నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 1-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 52 పేజీలు:6 వెల: రూ.1/-

బారాముల్లాలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు జైషే ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, సెప్టెంబర్ 30: కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులు ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని లక్ష్యంగా చేసుకొని దాడికి ప్రణాళిక రచించినట్లు పేర్కొన్నారు. బారాముల్లా జిల్లాలోని యెడిపోరా, పట్టణ ప్రాంతంలో ఇవాళ ఎన్‌కౌంటర్లు జరిగాయి.

ఆ తర్వాత ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయని జమ్మూ కశ్మీర్ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. షోపియాన్‌లోని చిత్రగామ్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని, పోలీసులు.. భద్రతా దళాలు పనిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదుల గురించి అందిన పక్కాగా అందించిన సమాచారం మేరకు.. పోలీసులు, భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు, బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని పోలీసులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన శశి థరూర్..మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆ పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మాజీ మంత్రులు మల్లికార్జున ఖర్గే, శశి థరూర్‌లు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. తొలుత శశి థరూర్ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళి అర్పించి తన నామినేషన్ దాఖలు చేయగా? ఆ తర్వాత కాసేపటికే ఖర్గే నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పార్టీ అధ్యక్ష పదవి కోసం ఇద్దరు నేతలు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో పోలింగ్ అనివార్యమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉన్నా? థరూర్, ఖర్గేలు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశాలు లేవని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా అధ్యక్ష పదవికి ఖర్గే ఎన్నికావడం ఖాయమేనన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఖర్గే నామినేషన్ దాఖలు సందర్భంగా ఆయన వెంట బరి నుంచి తప్పుకున్న రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్ సహా పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు. అంతేకాకుండా సామాజిక సమీకరణాలు తీసుకున్నా? దళిత వర్గానికి చెందిన ఖర్గేకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మరి ఏం జరగనుందో తెలియాలంటే కొన్నిరోజులు ఆగాల్సిందే.

సచివాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

హైదరాబాద్, సెప్టెంబర్ 30: తెలంగాణ సచివాలయం సంఘం ఆధ్వర్యంలో ఇవ్వాల (శుక్రవారం) రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని బి.ఆర్.కె.ఆర్ భవన్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. సచివాలయం మహిళా అధికారులు, సిబ్బంది ఉత్సవాలలో పాల్గొన్నారు. మహిళ సోదరిమణుల ఆటపాటలు, కోలాటం, దాండియా నృత్యాలతో బి.ఆర్.కె.ఆర్ భవన్ మారుమోగింది.

బేగంపేటలో ఎంఎంటీఎస్ రైలుకు తప్పిన ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 30: నగరంలోని బేగంపేటలో ఎంఎంటీఎస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. బేగంపేట నుంచి నెక్లెస్‌రోడ్డు మధ్య ఎంఎంటీఎస్ రైలు ఒక్కసారిగా నిలిచిపోయింది. సాంకేతిక లోపం వల్ల భారీ శబ్దం రావడంతో రైలు ఆగిపోయింది. దీంతో ప్రయాణికులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. అయితే వెంటనే స్పందించిన అధికారులు ఇంజిన్‌కు మరమ్మతులు పూర్తిచేయడంతో రైలు మళ్లీ బయల్దేరింది.

చరిత్రలో నేటినిజం

కం॥ శ్రీకరమై చెలరొందెడి
'చేకూరు' కులంబు నందు శేషుషియు, నమో
ఘా శేషుల నందు కొనన
రా కాశేషి ఘనన మొంచె 'రామానాథా' !

(అక్టోబర్ 1 చేకూరు రామారావు జయంతి...)

-రాధశ్రీ

సెల్:9494481210

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 30: యాదాద్రి ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం కోసం.. కేజీ 16 తులాల బంగారాన్ని విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని కేసీఆర్ మనుమడు హిమాన్షు అందించారు. పూజల అనంతరం కేసీఆర్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన కేసీఆర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.

సీఎం కేసీఆర్ వెంట మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ దీవకొండ దామోదర్ రావు, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, సుధీర్ రెడ్డి, జీవన్ రెడ్డి, వైటీడీఏ చైర్మన్ కిషన్ రావు, ఆలయ ఈవో గీతా రెడ్డి ఉన్నారు. అంతకు ముందు యాదాద్రి కొండకు దిగువన ఉన్న ప్రెసిడెన్షియల్ సూట్‌లో వైటీడీఏ అధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష జరిపారు. కొండ కింద కొనసాగుతున్న సత్యనారాయణ వ్రత మండపం, బస్ స్టేషన్, గండి చెరువు ఆధునీకరణ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎంతో పాటు మంత్రులు జగదీష్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, చిలుమర్తి లింగయ్య, సుధీర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఈవో గీతారెడ్డి ఉన్నారు.

సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభతో కలిసి రోడ్డుమార్గంలో గుట్టకు వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా, సీఎం కేసీఆర్ యాదాద్రి పర్యటన దృష్ట్యా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. భద్రతా కారణాలతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. సీఎం కేసీఆర్ రోడ్డుమార్గంలో యాదగిరిగుట్టకు వెళుండటంతో ఎన్ఆర్‌జీఐ మెట్రోస్టేషన్, ఉప్పల్ ఎక్స్‌రోడ్, బోడుప్పల్, మెక్‌డొనాల్డ్స్, ఘట్‌కేసర్, బీబీనగర్, యాదాద్రి వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.

మర్రిగూడలో బీజేపీకి ఎదురు దెబ్బ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మర్రిగూడ మండలంలో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీరాములు, కార్యదర్శి, సరంపేట ఉపసర్పంచ్ కొత్త మల్లయ్య తమ అనుచరులతో గులాబీ గూటికి చేరారు. వారితోపాటు నాంపల్లి మండలం మహమ్మాదాపురం ఎంపీటీసీ మంజుల, గట్టుప్పల్ ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్ తదితరులు మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌పై పెరిగిన విశ్వసనీయతకు తాజా చేరికలు అద్దం పడుతున్నాయాన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసే టీఆర్ఎస్‌లోకి వలసల ప్రవాహం కొనసాగుతున్నాయని చెప్పారు.

అబార్షన్ హక్కుపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 30: పెండ్లయినా, కాకపోయినా అబార్షన్ చేయించుకొనే హక్కు మహిళలకు ఉన్నదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. అబార్షన్ చేయించుకొనే హక్కు మహిళలకు కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు కేటీఆర్ ట్వీట్ చేశారు.

గర్భం దాల్చినప్పటి నుంచి 24 వారాలలోపు వరకు గర్భాన్ని తీయించుకోవచ్చునని సుప్రీంకోర్టు తెలిపింది. వైద్య సంబంధ గర్భస్రావ చట్టానికి (ఎంటీపీ) సంబంధించిన ఓ కేసుపై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఏఎస్ బోపన్నతో కూడిన ధర్మాసనం.. గర్భం తొలగింపులో వివాహితలు, అవివాహితలు అన్న తేడా చూపించటం రాజ్యాంగానికి విరుద్ధమని వెల్లడించింది. 'ఎంటీపీ చట్టం ప్రకారం మహిళలందరికీ సురక్షితంగా గర్భం తీయించుకొనే హక్కు ఉన్నది. పెండ్లి కానందున గర్భాన్ని తొలగించే హక్కు లేదని చెప్పలేం. అది వివక్ష చూపటమే. దాన్ని రాజ్యాంగం ఒప్పుకోదు. రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం.. గర్భం ఉంచుకోవాలా? తీయించుకోవాలా? అన్న హక్కు వివాహితతో సమానంగా, అవివాహితకు కూడా ఉన్నది. సామాజిక సందర్భాలను బట్టి నిబంధనలు మారుతుంటాయి' అని ధర్మాసనం తెలిపింది.

అహ్మదాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న అహమదాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ను ప్రారంభించారు. ఆయన కాలూపుర్ స్టేషన్ నుండి మెట్రో లో దూర్ దర్శన్ కేంద్ర మెట్రో స్టేషన్ వరకు ప్రయాణించారు కూడాను.

ప్రధాన మంత్రి తన గుజరాత్ యాత్ర లో రెండో రోజు న, అహమదాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కు పచ్చజెండా ను చూపెట్టారు. ప్రధాన మంత్రి గాంధీనగర్ స్టేషన్ నుండి కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 రైలు లో కూర్చొని ప్రయాణించిన అనంతరం కాలూపుర్ స్టేషన్ కు చేరుకొన్నారు. ఈ సందర్భం లో, ఆయన మెట్రో రైలు సంబంధి ప్రదర్శన ను కూడా చూశారు.

ఈ సందర్భం లో ప్రధాన మంత్రి వెంట గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, గుజరాత్ గవర్నరు శ్రీ ఆచార్య దేవవ్రత్ మరియు గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి శ్రీ హర్ దీప్ సింహ్ పురి లు కూడా ఉన్నారు. మెట్రో లో ప్రయాణించినపుడు విద్యార్థుల తో, క్రీడాకారుల తో మరియు సాధారణ ప్రయాణికుల తో ప్రధాన మంత్రి మాట్లాడారు. మెట్రో రైలు లో ఉన్న అనేక మంది ప్రయాణికులు ప్రధాన మంత్రి ఆటోగ్రాఫ్ ను కూడా తీసుకొన్నారు.

అహమదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు బహుళ విధ మౌలిక సదుపాయాల సంబంధిత సంధానాని కి గొప్ప ప్రోత్సాహాన్ని అందించేది అని చెప్పాలి. అహమదాబాద్ మెట్రో ప్రాజెక్టు యొక్క ఒకటో దశ లో అపేరల్ పార్క్ నుండి థల్ తేజ్ వరకు ఈస్ట్ -వెస్ట్ కారిడోర్ మరియు మొటేరా నుండి గ్యాస్ పుర్ మధ్య నార్త్-సౌత్ కారిడోర్ కు చెందిన సుమారు 32 కిలో మీటర్ ల భాగం కలసి ఉంది. ఈస్ట్-వెస్ట్ కారిడోర్ లో థల్ తేజ్-వస్త్రల్ మార్గం లో 17 స్టేషన్ లు ఉన్నాయి. ఈ కారిడోర్ లో నాలుగు స్టేషన్ లతో పాటు 6.6 కి.మీ. భూగర్భ భాగం కూడా ఉంది. గ్యాస్ పుర్ ను మోటెరా స్టేడియమ్ తో కలిపే 19 కి.మీ. లతో కూడిన నార్త్-సౌత్ కారిడోర్ లో 15 స్టేషన్ లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు తాలూకు ఒకటో దశ ను 12,900 కోట్ల రూపాయల కు పైబడిన ఖర్చు తో నిర్మించడం జరిగింది.

అహమదాబాద్ మెట్రో భూగర్భ సొరంగాలు, వంతెన లు, స్తంభాలు మరియు భూగర్భ స్టేషన్ లు, కంకర ను వాడకుండా అమర్చిన రైలు పట్టాలు మరియు డ్రైవర్ లేకుండా రైలు నునడిపే వ్యవహారం లో రోలింగ్ స్టాక్ తో కూడిన ఒక విశాలమైన అత్యాధునిక మౌలిక సదుపాయాల వ్యవస్థ తో కూడిన ప్రాజెక్టు అని చెప్పాలి. ఈ మెట్రో ట్రైన్ కు ఒక శక్తి సమర్థమైన ప్రపల్సన్ సిస్టమ్ ను జత పరచడమైంది. దీని ద్వారా శక్తి వినియోగం లో దాదాపు 30-35 శాతం ఆదా అవుతుంది. రైలు లో అత్యాధునిక సస్ పెన్షన్ సిస్టమ్ ఉంది. అది ప్రయాణికుల కు చాలా సహజమైన సవారీ తాలూకు అనుభూతి ని అందిస్తుంది.

మరో రెండు రోజులు జిల్లాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30: రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం ఉందంటూ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. తఆదివారం పలు జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడుతాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌క ర్నూల్, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల్లో తేలిక పాటి నుంచి భారీ వర్షం కురిసింది. అత్యధికంగా నల్గొండ జిల్లా గుండ్లపల్లెలో 6.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీఎస్ డీపీఎస్ తెలిపిం ది.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30: మహబూబ్‌నగర్ పట్టణంలో భారీ వర్షాల కారణంగా నీట మునిగిన రామయ్య బౌలి, ఎర్రగుంట, తదితర లోతట్టు ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పర్యటించారు. మోకాలు లోతు నీళ్లలో దిగి ప్రజల సమస్యలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

వర్ష బాధితులకు ఆహార ప్యాకెట్లను అందజేశారు. గత 2 రోజులుగా ఎప్పుడు లేనంత వర్షం కురవడం వల్ల పెద్ద ఎత్తున వర్షపు నీరు వస్తున్నదని మంత్రి తెలిపారు. నిర్వాసితులకు పునరావాసం కోసం ప్రత్యేకంగా 3 ఫంక్షన్ హాల్స్ వద్ద పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఒకప్పుడు చెరువులు ఎండిపోయి ఉండేవని, గత కొన్నేండ్లుగా పచ్చదనం పెరిగి భారీ వర్షాలు కురుస్తున్నాయని ఆయన తెలిపారు. వరద ముంపు నుంచి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇండ్లలో ఉండకుండా ఫంక్షన్ హాల్స్ వద్దకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులు ఆదేశించారు.

ఇండియా మొబైల్ కాంగ్రెస్ యొక్క ఆరో సంచికను ప్రారంభించన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: ఒక కొత్త సాంకేతిక విజ్ఞాన శకాని కి నాంది పలుకుతూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 5జి సేవల ను అక్టోబరు 1వ తేదీ నాడు ఉదయం 10 గంటల కు న్యూ ఢిల్లీ లోని ప్రగతి మైదాన్ లో ప్రారంభించనున్నారు. 5జి సాంకేతిక పరిజ్ఞానం అంతరాయాల కు తావు ఉండనటువంటి విధం గా ప్రసారాల ను, అధిక మొత్తం లో డాటా ను ఉన్నత స్థాయి విశ్వసనీయత కలిగిన కమ్యూనికేశన్స్ ను అందజేయనుంది. ఇది శక్తి ఆదా ను స్పెక్ట్రమ్ సామర్థ్యాన్ని, నెట్ వర్క్ సామర్థ్యాన్ని పెంచనుంది.

ప్రధాన మంత్రి ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎమ్ సి) యొక్క ఆరో సంచిక ను కూడా ప్రారంభించనున్నారు. ఐఎమ్ సి 2022 ను అక్టోబరు 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు "న్యూ డిజిటల్ యూనివర్స్" అనే ఇతివృత్తం తో నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమాని కి ప్రముఖ ఆలోచనపరులు, నవపారిశ్రామికులు, నూతన ఆవిష్కర్తలు మరియు ప్రభుత్వ అధికారులు హాజరై డిజిటల్ టెక్నాలజీ యొక్క వ్యాప్తి మరియు డిజిటల్ టెక్నాలజీ ని సత్వరం స్వీకరించడం వల్ల అందిరాగల అద్వితీయ అవకాశాల ను గురించి చర్చిస్తారు.

సంక్షేమ..ఆశ్రమ పాఠశాలల్లో ఆహార పదార్థాల నిల్వలో అప్రమత్తంగా ఉండాలి

-గురుకులాల ప్రిన్సిపాళ్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కర్ణన్

కరీంనగర్, సెప్టెంబర్ 30 (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు.. అన్ని సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా..ఆహార పదార్థాల నిల్వలో ప్రిన్సిపాళ్లు.. కింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ.. కిచెన్ రూంలను.. స్టోర్ రూంలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ మైనార్టీ గురుకుల బాలుర ఆశ్రమ పాఠశాలలో అన్ని సంక్షేమ గురుకులాల ప్రిన్సిపాళ్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ జరగకుండా తీసుకునే చర్యలు, వంట సరుకులను నిల్వ ఉంచే పద్ధతి, వంట నాణ్యతను పరీక్షించే అంశాలపై పలు విధాల శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీ పులి మధుసూదన్, కార్యక్రమ నిర్వహణ అధికారిని డాక్టర్ శిరీష, కరీంనగర్ పెద్దపెల్లి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ బి.అంబేద్కర్, ప్రిన్సిపాల్ వీర్ల మహేష్, అన్ని సంక్షేమ గురుకుల కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

రక్తదానమే ప్రాణదానం

(01 అక్టోబర్ 'జాతీయ స్వచ్ఛంధ రక్తదాన దినం' సందర్భంగా)

'బ్లడ్ బ్యాంక్ సొసైటీ'తో పాటు 'ఇండియన్ సొసైటీ ఆఫ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ అండ్ ఇమ్యునోహెమటాలజీ' స్థాపించి 'ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్'లో అపార సేవలు అందించిన డా: జై గోపాల్ జోలీ తీసుకున్న చొరవను అభినందించాల్సిందే. డా: జై గోపాల్ జోలీ కృషిని గుర్తించి వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏట 01 అక్టోబర్‌న 'జాతీయ స్వచ్ఛంధ రక్త దాన దినం' నిర్వహిస్తూ, ఈ వేదిక ద్వారా రక్తదానం పట్ల అవగాహన కార్యక్రమాలను 01 అక్టోబర్ 1975 నుంచి నిర్వహించుకుంటున్నాం. జై గోపాల్ జోలీ సేవను గుర్తించిన వైద్య సమాజం వారిని 'భారత మార్పిడి వైద్యశాస్త్ర పితామహుడి(ఫాదర్ ఆఫ్ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ ఇన్ ఇండియా'గా పిలుస్తున్నారు. ప్రమాదం లేదా పలు వ్యాధితో బాధ పడుతున్న రోగుల ప్రాణాలు నిలుపడానికి అత్యవసరమైన రక్తం దాతల నుంచి స్వచ్ఛందంగా సేకరించుట జరుగుతున్నది. స్వల్ప సంఖ్యలో రక్తదాతలు ముందుకు రావడంతో రక్త కొరతతో వేల ప్రాణాలు గాల్లో కలుస్తుండటం విచారకరం. రక్త కొరతతో పాటు మన దేశంలో సరిపోయే రక్తనిధి కేంద్రాలు కూడా అందుబాటులో లేవు. ఆరోగ్యవంతులు రక్తదాన సేవ పట్ల అపోహలను తొలగించుకొని, తరుచుగా కనీసం ఏడాదికి 2-3 సార్లయినా (ప్రతి 3 మాసాలకు ఒకసారి) స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ఉత్సుకత చూపడానికి ప్రేరణను కల్పించే వేదికగా 01 అక్టోబర్‌ను ఉపయోగిస్తారు.

గత వివరాల ప్రకారం భారత దేశంలో 12 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం ఉండగా, 10.9 మిలియన్ యూనిట్లు మాత్రమే దాతల నుండి లభ్యం అవుతున్నందున 1.1 మిలియన్ యూనిట్ల కొరత ఏర్పడుతోంది. అనేక అభాగ్యులకు సమయానికి రక్తం అందక నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నారు. 18-60 ఏండ్లు వయస్సుగల ఆరోగ్యవంతులైన వ్యక్తులు కనీస 45 కేజీల బరువు కలిగిన రక్త దాతల నుంచి ప్రతి 3 మాసాలకు ఒకసారి 33 - 350 మిల్లీ లీటర్ల రక్తం సేకరిస్తారు. స్వచ్ఛంధ రక్త దాత రక్తంలో 12.5 గ్రామ్స్/డియల్ హిమోగ్లోబిన్, రేబిస్/కాన్సర్/బిపి/షుగర్/టిబి/హెచ్ఐవి-ఏయిడ్స్/సుఖవ్యాధులు వంటి ఎలాంటి వ్యాధులు/రుగ్మతలు ఉండరాదు. ఆధునిక ప్రజారోగ్య వ్యవస్థలో స్వచ్ఛంధ రక్తదాతల అవసరం ఎంతగానో ఉంది. ఒకరి జీవితాన్ని కాపాడగలిగిన రక్తం, ప్లాస్మా, ప్లేట్‌లెట్లను దానం చేయడమనేది అతి ముఖ్యమైన సేవగా గుర్తించాలి. మన సమీప బంధువుల అవసరానికి కాకుండా విశ్వ మానవాళి ప్రాణాలు నిలుపడానికి రక్తదాన యజ్ఞం మన జీవితంలో అంతర్భాగం కావాలి.

మనం దానం చేసిన రక్తాన్ని అవసరార్థులకు ఇవ్వడానికి ముందు ఏయిడ్స్, హెపటైటిస్-బి/సి, మలేరియా, యస్‌టిడి, కోవిడ్-19, బ్లడ్ గ్రూపులు (ఏ,బి,ఏబి, ఓ) లాంటి పలు రక్త నాణ్యత పరీక్షలు చేస్తారు. రక్తదానం వ్యాపారం కారాదు. ధనాన్ని ఆశించి రక్తదానం చేయడమే వృత్తిగా తీసుకోవడం, అలాంటి దాతలను ప్రోత్సహించడం ప్రమాదకరం.

స్వచ్ఛంధ రక్తదాన సేవల పట్ల యువతలో అవగాహన కల్పించడం, అనుమానాలను (రక్తహీనత కలుగుతుందని, సూదులకు భయపడడం, నొప్పికి భయపడడం, బలహీనం అవుతామని) నివృత్తి చేయడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అత్యవసర సమయాల్లో రోగులకు ప్రత్యక్షంగా దానం చేయడం లాంటి అంశాలను చేపట్టాలి. గుండె పంపింగ్ ద్వారా రక్తం నాళాల్లోంచి శరీరంలోని అన్ని కణజాలాలకు ఆక్సిజన్, పోషకాలను అందించడమే కాకుండా శరీరం నుంచి వ్యర్థాలను విసర్జించడానికి దేహదపడుతుంది. రోడ్డు ప్రమాదాలు, ప్రసవ సంక్లిష్టాలు, తీవ్ర రోగాలు, హింసాత్మక ఘటనలు లాంటి జరిగినపుడు సత్వరమే దాతల నుంచి రక్తం అవసరం అవుతుంది. మనందరం కనీసం మన పుట్టిన రోజు, పెళ్ళి రోజుల్లో లేదా ఇతర ముఖ్య తేదీల్లో ఏడాది ఒకటి రెండు సార్లు రక్తదానం చేయడానికి ప్రతిన బూనాలి. మన దేశంలో త్రిపుర రాష్ట్రంలో అత్యధిక స్వచ్ఛంధ రక్తదాతలు, మణిపూర్‌లో అత్యల్ప దాతలు ఉన్నారని గణాంకాలు వివరిస్తున్నాయి.

రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్స్, రోటరీ క్లబ్స్, యన్‌యస్‌యస్, యన్‌సిసి, పలు స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాలు, కళాశాలలు, యువజన సంస్థల్లో విధిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, స్వచ్ఛంధ రక్తదాతల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలి. పవిత్ర నిస్వార్థ ఆదర్శ సేవగా స్వచ్ఛంధ రక్తదానం పేరు గడించింది. ఆరోగ్యవంతుల శరీరంలో 4-5 లీటర్ల రక్తం ఉంటుంది. రక్తదానంలో విధిగా డిస్పోజబుల్ నీడిల్స్ వాడడం జరుగుతుందని తెలుసుకోవాలి. ప్లాస్మా దానాన్ని 'ది గిఫ్ట్ ఆఫ్ లైఫ్'గా అభివర్ణిస్తున్నారు. రక్తంలోని పసుపు వర్ణపు ద్రవాన్ని ప్లాస్మాగా పిలుస్తూ, బలహీన రోగనిరోధకశక్తి ఉన్న రోగులకు అందిస్తారు. కోవిడ్-19 రోగులు, తీవ్ర ట్రామా, కాలిన గాయాలు, రక్తం గట్టని సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ప్లాస్మా అందిస్తారు. ప్లేట్లెట్ కణాలు రక్తం గడ్డకట్టడానికి, రక్తస్రావాన్ని ఆపడానికి ఉపయోగ పడుతుంది. ల్యుకేమియా, కీమోథెరపీ, డెంగ్యూ లాంటి అనారోగ్యాలకు ప్లేట్లెట్స్ అత్యవసరం అవుతాయి. ఇండియాలో రక్తం, రక్త ఉత్పత్తుల కొరత అధికంగా ఉన్నందున యువభారతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త కొరతను రూపుమాపుతూ రక్త కొరత వల్ల జరిగే ప్రాణ హానిని పూర్తిగా అరికట్టాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సంగారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల మహా సభ

సంగారెడ్డి, సెప్టెంబర్ 29 (నేటి నిజం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా టి యు డబ్ల్యూ జే జర్నలిస్ట్ మహాసభ జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగింది. ఈ సభకు యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహతలి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రం జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం ఇది అన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్సు పాసులు, జర్నలిస్టులపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఇండ్ల స్థలాలు, వివిధ మౌలిక అవసరాలపై పోరాడుతున్నదని వివరించారు. జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, మెదక్, సిద్దిపేట, గజ్వేల్ లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని మంత్రులకు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా 25, 30 సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తున్న వారికి నేటికీ ఇళ్ల స్థలాలు రాలేవన్నారు. ఇళ్ల స్థలాలు జర్నలిస్టుల కనీస అవసరాల కొరకు నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పైజల్, మల్లికార్జున్, విష్ణు, జర్నలిస్టు నాయకులు జిల్లాలోని జర్నలిస్టులు పాల్గొన్నారు

డిలిగెంట్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, డీబీ పవర్ లిమిటెడ్ సంస్థల వాటా మూలధనాన్ని అదానీ పవర్ లిమిటెడ్ కొనుగోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: డిలిగెంట్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ (డిలిగెంట్ పవర్) మరియు డీబీ పవర్ లిమిటెడ్ (డీబీ పవర్) యొక్క వాటా మూలధనాన్ని అదానీ పవర్ లిమిటెడ్ (స్వాధీనపరుడు-అక్వైరర్) కొనుగోలు చేయడాన్ని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తన ఆమోదం తెలిపింది. ఖిడిలిగెంట్ పవర్ మరియు డీబీ పవర్‌లను సమిష్టిగా టార్గెట్‌లుగా సూచించిడమైంది. ఈ ప్రతిపాదిత కలయికలో 100 శాతం వాటా మూలధనం, టార్గెట్ సంస్థల ఆర్థిక హక్కులను స్వాధీనపరుడు (అక్వైరర్) పొందడానికి సంబంధించినది. అక్వైరర్ అనేది బీఎస్ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో జాబితా చేయబడిన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ. అక్వైరర్ భారతదేశంలో ఎనిమిది ఆపరేషనల్ పవర్ ప్లాంట్‌లతో కూడిన పవర్ కంపెనీ. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ మరియు ఛత్తీస్‌గఢ్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లు మరియు గుజరాత్‌లో 40 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్‌లతో కూడిన 13,650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఈ సంస్థ కలిగి ఉంది. డిలిగెంట్ పవర్ ప్రాథమికంగా హోల్డింగ్ కంపెనీ కార్యకలాపాలలో నిమగ్నమై ఉంది. ఇది డీబీ పవర్‌కు పరిమితమైన ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ మరియు కన్సల్టెన్సీ సేవలను కూడా అందిస్తుంది. డీబీ పవర్ ఛత్తీస్‌గఢ్‌లో గంటకు 1200 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో

బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిర్వహిస్తోంది.ప్రతిపాదిత కోనుగోలు సంబంధించిన వివరణాత్మక ఆర్డర్ వెలువడాల్సి ఉంది.

మైత్రా ఎనర్జీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన పద్దెనిమిది అనుబంధ సంస్థల వాటా మూలధనాన్ని కొనుగోలు చేయడానికి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: మైత్రా ఎనర్జీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన పద్దెనిమిది అనుబంధ సంస్థల వాటా మూలధనాన్ని కొనుగోలు చేయడానికి జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ సంస్థకు కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదం తెలిపింది. కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కాంపిటీషన్ చట్టం, 2002లోని సెక్షన్ 31(1) ప్రకారం జేఎస్‌జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ వాటా కోనుగోళ్లు చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదిత విలీనం నియో ఎనర్జీ లిమిటెడ్ (అక్వైరర్) (ప్రతిపాదిత కలయిక) వ్యక్తిగత వాటా కొనుగోలు ఒప్పందాల ద్వారా మైత్రా ఎనర్జీ ఎనర్జీ (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్ (మైత్రా) యొక్క 18 (పద్దెనిమిది) అనుబంధ సంస్థల (లక్ష్యాలు) వాటాను కొనుగోలు చేయడానికి సంబంధించినది. ప్రతిపాదిత కలయికకు సీసీఐ ఆమోదంతో 1,753 మెగా వాట్ల కార్యాచరణ పునరుత్పాదక పోర్ట్‌ఫోలియోను పొందేందుకు అక్వైరర్‌కు తగిన అవకాశాన్ని అందిస్తుంది.

అక్వైరర్ సంస్థ జేఎస్‌డబ్ల్యు ఎనర్జీ లిమిటెడ్ (జేఈఎల్) యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, ఈ సంస్థ శక్తి వ్యాపారాన్ని గ్రే (థర్మల్) మరియు గ్రీన్ (పునరుత్పాదక)గా మార్చడానికి జేఈఎల్ యొక్క ప్రతిపాదిత పునర్వ్యవస్థీకరణ ప్రకారం విలీనం చేయబడింది.

దేశంలో అక్టోబరు 1 నుంచి 31దాకా పరిశుభ్ర భారతం 2.0 నిర్వహణపై యువజన వ్యవహారాలు-క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడల మంత్రిత్వశాఖ (భారత ప్రభుత్వం) 2022 అక్టోబరు 1 నుంచి 31దాకా దేశవ్యాప్తంగా 'పరిశుభ్ర భారతం 2.0' కార్యక్రమం నిర్వహిస్తుందని ఆ శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ఒక ట్వీట్ ద్వారా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న గౌరవనీయ ప్రధానమంత్రి తన ప్రసంగంలో 'పంచ ప్రాణ్' (ఐదు సంకల్పాలు) గురించి ప్రకటించారని ఈ సందర్భంగా ఒక వీడియో సందేశం ద్వారా శ్రీ అనురాగ్ ఠాకూర్ గుర్తుచేశారు.

ఈ సంకల్పాల్లో అభివృద్ధి చెందిన భారతం ఒకటి కాగా, ఇందులో పరిశుభ్రత అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల 'పరిశుభ్ర భారతం 2.0' కార్యక్రమానికి తమ ప్రాథమ్యాలలో అగ్రస్థానం ఇచ్చామని స్పష్టం చేశారు.

ఈ మేరకు "గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ ఏనరేంద్రమోదీ స్ఫూర్తితో ఏఏనిటతిజీూజూనీతీబిబ గత ఏడాది పరిశుభ్రత కార్యక్రమం కింద ఒక నెల వ్యవధిలో 75 లక్షల కిలోల చెత్త నిర్మూలన లక్ష్యంగా నిర్దేశించగా, అంతకన్నా ఎక్కువగా 114 లక్షల కిలోల చెత్తను నిర్మూలించగలిగాం. ఈ నేపథ్యంలో 1.10.2022న ప్రయాగ్‌రాజ్ నుంచి #SwachhBharat2022కు శ్రీకారం చుడుతున్నాం.Anurag Thakur (@ianuragthakur) September 29, 2022" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాగే నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకేఎస్) అనుబంధ యువజన క్లబ్బులు, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) అనుబంధ సంస్థల నెట్‌వర్క్ ద్వారా ప్రధానమంత్రి దార్శనికత మేరకు దేశంలోని 744 జిల్లాల్లోగల 6 లక్షల గ్రామాల్లో 'పరిశుభ్ర భారతం 2.0' కార్యక్రమం నిర్వహిస్తామని శ్రీ ఠాకూర్ వివరించారు.

పరిశుభ్ర భారతం 2.0 కార్యక్రమం 2022 అక్టోబరు 1న ప్రయాగ్‌రాజ్ నుంచి మొదలవుతుందని శ్రీ అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడంపై ప్రజల్లో అవగాహన పెంచి వారు ఇందులో భాగస్వాములయ్యేలా ఉత్తేజితులను చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలు, భాషలు, నేపథ్యాలుగల ప్రజలంతా సమష్టిగా పనిచేస్తూ పూర్తి స్వచ్ఛంద ప్రాతిపదికన వ్యర్థాలను నిర్మూలిస్తారని తెలియజేశారు. పరిశుభ్ర భారతం 2.0 కేవలం ఒక కార్యక్రమం కాదని, పరిశుభ్రత ప్రాముఖ్యాన్ని ప్రజలు గుర్తించేలా చేయడమే దీని ప్రధాన లక్ష్యమని శ్రీ ఠాకూర్ అన్నారు. ఇది దేశంలో 'సంతోష సూచీ' మెరుగుదలకూ దోహదం చేస్తుందన్నారు. తదనుగుణంగా దేశంలో ప్రజలు నిర్వహించే అతిపెద్ద పరిశుభ్రత ఉద్యమంగా దీన్ని మలచడానికి యువజన వ్యవహారాల శాఖ కృషి చేస్తుందని చెప్పారు.

నిరుడు ఒక నెల వ్యవధిలో 75 లక్షల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ దాన్ని అధిగమించినట్లు కేంద్రమంత్రి గుర్తుచేశారు. ఈ మేరకు గత ఏడాది పరిశుభ్రత కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో ఈ ఏడాది కోటి కిలోల ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ-నిర్మూలనను యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు బాధ్యతగల పౌరులుగా పరిశుభ్ర భారతం 2.0లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవడం సహా పరస్పర స్ఫూర్తితో లక్ష్యసాధనకు కృషి చేయాలని శ్రీ ఠాకూర్ పిలుపునిచ్చారు.

పరిశుభ్ర భారతం కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 2022 అక్టోబరు 1 నుంచి 31దాకా బహిరంగ ప్రదేశాల్లో, నివాసాల్లో పరిశుభ్రత కార్యకలాపాలు నిర్వహిస్తారన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను, పంచాయతీరాజ్ సంస్థలను, స్వచ్ఛంద సంస్థలుసహా ప్రభుత్వ సంస్థలను ఇందులో భాగస్వాములను చేస్తారని తెలిపారు. పరిసరాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవడం గర్వకారణమని భావించేలా పౌరులలో అవగాహనను పెంచే బాధ్యత వీటిపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంతోపాటు "పరిశుభ్రత కాలం - అమృత కాలం" అనే తారకమంత్రంతో దీన్ని జన భాగస్వామ్యంగల ప్రజా ఉద్యమంగా మలచాలని మంత్రి పిలుపునిచ్చారు.

'పోషణ్ మాహ్' కార్యక్రమం కింద వర్షపునీటి సంరక్షణకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: 2022వ సంవత్సరంలో ప్రస్తుత కొనసాగుతున్న పోషణ మాసం (పోషణ్ మాహ్) కార్యక్రమాల్లో భాగంగా, కేంద్ర మహిళా, శిశుఅభివృద్ధి మంత్రిత్వ శాఖ (డబ్ల్యు.సి.డి.), కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖతో కలసి పలు కార్యక్రమాలు,కార్యకలాపాలు నిర్వహిస్తూ వస్తోంది. ఇందులో వివిధ స్థాయిల్లో నీటి నిర్వహణా కార్యకలాపాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనితో పోషణ్ మాస్ కార్యక్రమం ప్రారంభమైన మొదటి రెండు వారాల్లోనే, 'నీటి నిర్వహణ'తో అనుసంధానించిన 10లక్షలకుపైగా కార్యకలాపాలు దేశంలో జరిగినట్టు సమాచారం అందింది.

తగిన పరిమాణంలో నీటిని వినియోగించడం, నీటిని కలుషితం కాకుండా నివారించడం వంటి కార్యకలాపాలు మానవ శరీరం మెరుగ్గా పనిచేయడానికి దోహదపడతాయి. తద్వారా తినే ఆహారపు పోషక విలువను సుస్థిరంగా నిలబెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. నీటికాలుష్యం ద్వారా సంక్రమించే వ్యాధులను, ప్రత్యేకించి,.. పిల్లలలో వచ్చే విరేచనాల వంటి అనారోగ్య సమస్యలను పరిష్కరించడానికి సులువుగా అందుబాటులో ఉండే, సురక్షితమైన నీరు దోహదపడుతుంది.

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖతో కలిసి పోషణ్ మాహ్ పేరిట పలు కార్యకలాపాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దీని కింద,.. అంగన్‌వాడీ కేంద్రాలు/వాటి పరిసర ప్రాంతాల్లో వర్షపు నీటి సేకరణ, నిల్వ.. నీటి సంరక్షణ తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇందులో భాగంగా, అన్ని అంగన్‌వాడీల ప్రాంగణాల్లో అక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, తగిన విధంగా వర్షపు నీటి సంరక్షణ పనులను చేపట్టాలని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను/కేంద్రపాలిత ప్రాంతాలను అభ్యర్థించింది.

ఇంకా, నీటి సంరక్షణ, నీటి వినియోగ నిర్వహణా ప్రక్రియల్లో మహిళల పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. పోషణ్ పంచాయతీలు, మదర్ గ్రూపులలో ప్రమేయం ఉన్న గ్రామ ఆరోగ్య పోషకాహార, పారిశుద్ధ్య కమిటీల (వి.హెచ్.ఎన్.ఎస్.సి.ఎస్.ల) ద్వారా మహిళల పాత్రకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

2018వ సంవత్సరం మార్చిలో పోషణ్ అభియాన్ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి, భారతదేశం అంతటా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో 'పోషకాహార కేంద్రీకృత జనోద్యమాలు' కీలక పాత్ర పోషిస్తూ వచ్చాయి. ఇప్పటివరకు, అటువంటి ఎనిమిది జనోద్యమాలను విజయవంతంగా నిర్వహించారు. మార్చి, సెప్టెంబరు నెలల్లో పోషన్ పఖ్వాడాల్లో నాలుగు, పోషన్ మాహ్‌లలో నాలుగు చొప్పున ఈ జనోద్యమాలు నిర్వహించారు. 2022వ సంవత్సరపు పోషణ్ మాహ్ రూపంలో ఇపుడు తొమ్మిదవ జనోద్యమం ఈ నెలలో దేశవ్యాప్తంగా గణనీయమైన భాగస్వామ్యంతో కొనసాగుతోంది, మొదటి 1,000 రోజులకోసం కీలకమైన ప్రాముఖ్యతతో కీలకమైన ఇతివృత్తాలను పొందుపరిచారు. పోషణ్ కే పాంచ్ సూత్రం, వృద్ధిపై పర్యవేక్షణ, రక్తహీనత నివారణ, ఆయుష్ వైద్య పద్ధతుల ఏకీకరణ, ఆహార వైవిధ్యం, సాంప్రదాయ స్వదేశీ వంటకాలపై దృష్టిని కేంద్రీకరించడం మొదలైన ప్రధాన ఇతివృత్తాలను ఇందుకు ఎంపిక చేసుకున్నారు.

2022 మార్చిలో జరిగిన నాల్గవ పోషణ్ పఖ్వాడా వేడుకల కోసం, దేశవ్యాప్తంగా అమలయ్యే పథకం కింద "లైంగిక స్పృహతో కూడిన నీటి నిర్వహణా కార్యక్రమాల" మరో ప్రధాన ఇతివృత్తాన్ని మొదటిసారి చేపట్టారు. నీటి సంరక్షణ, నీటినిల్వల రక్షణ, నీటి స్థిర వినియోగాన్ని గురించి ప్రచారం చేయడానికి సమర్థవంతమైన వ్యూహంగా 'జల నిర్వహణపై పబ్లిక్ ఔట్‌రీచ్ పేరిట చైతన్య కార్యక్రమాలను' చేపట్టారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పాలిచ్చే తల్లుల దైనందిన జీవితంలో నీటికి గల ప్రాముఖ్యతపైన,.. వాన నీటి సంరక్షణ, కిచెన్ గార్డెన్‌లలో నీటి పునర్వినియోగం, ఇళ్లలో నేలను, మరుగుదొడ్లు శుభ్రపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించే పనిలో అంగన్ వాడీ కార్యకర్తలు/అంగన్ వాడీ సహాయకులను వినియోగించారు.

సీడీఎస్‌గా జనరల్ అనిల్ చౌహాన్ బాధ్యతల స్వీకరణ..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: భారత త్రివిధ దళాధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ అనిల్ చౌహాన్ ఇవ్వాల (శుక్రవారం) బాధ్యతలు స్వీకరించారు. భారత రెండో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా చౌహాన్ నియమితులయ్యారు. డిసెంబర్ 2021లో మొదటి అఆూ జనరల్ బిపిన్ రావత్ చనిపోయినప్పటి నుంచి ఈ పోస్ట్ తొమ్మిది నెలలకు పైగా ఖాళీగా ఉంది. సీడీఎస్‌గా తన మొదటి ప్రసంగంలో అతను భద్రతా దళాలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి అంచనాలను నెరవేరుస్తానని, అన్ని సవాళ్లు.. ఇబ్బందులను కలిసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

ఇక.. అఆూ చౌహాన్ నేషనల్ వార్ మెమోరియల్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించే ముందు సౌత్ బ్లాక్ లాన్‌లపై ట్రై-సర్వీస్ గార్డ్ ఆఫ్ హానర్‌ను తనిఖీ చేశారు. అనంతరం సౌత్ బ్లాక్ కార్యాలయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు.

భారత సాయుధ బలగాలలో అత్యున్నత ర్యాంక్ బాధ్యతలు స్వీకరించినందుకు గర్విస్తున్నాని, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా త్రివిధ రక్షణ దళాల నుంచి అంచనాలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తానన్నారు చౌహాన్. ఇక ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వి.ఆర్. చౌదరి, నేవీ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ ఎస్.ఎన్. ఘోరమాడే.. ఎయిర్ మార్షల్ బి.ఆర్. కృష్ణ కూడా హాజరయ్యారు.

ర్యాగట్లపల్లి గ్రామం రాష్ట్రానికే ఆదర్శం.. ఎస్పీ శ్రీనివాసరెడ్డి

కామారెడ్డి, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): జిల్లా బిక్కనూరు మండలం ర్యాగట్లపల్లి గ్రామం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి ః అన్నారు. శుక్రవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల క్రైమ్ ఫ్రీ గ్రామంగా ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి కేసులు లేకపోవడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. పోలీసు మెట్లు ఎక్కని గ్రామం రాష్ట్రంలో మొట్టమొదటి గ్రామం ఇదేనన్నారు. గ్రామస్తుల ఐక్యతను ఆయన అభినందిస్తూ పలువురిని శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి.ఎస్.పి సోమనాథ్, సిఐ తిరుపయ్యా, ఎస్సై ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

28 కేసుల్లో ఎనిమిది మంది అరెస్ట్.. రూ.40 లక్షల విలువైన సొత్తు రికవరీ

ఖమ్మం, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): కొంతమంది వ్యక్తులు ముస్తఫానగర్ నివాస ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లుగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈరోజు ఉదయం సుమారు 9 గంటలకు ఖమ్మం వన్ టౌన్, సీసీఎస్ పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు.

ఈరోజు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులతో పాటు వారి వద్ద స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదు వివరాలను పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నిందితులు సూర్యపేట జిల్లా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన 1) నూకమళ్ళ నాగేంద్రబాబు, (2) పప్పుల రాజ్ కుమార్ (పండు), అదే గ్రామానికి చెందిన స్నేహితులు (3) బాదే నాగేంద్రబాబు, (4) మండల అశోక్, (5) బాణాల ముత్యాలు, (6) చింతమల్ల వెంకన్న, (7) కులకులపల్లి మహేశ్ తో పాటు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన (8) తెలగమల్ల వెంకటేశ్వర్లు (రవి) అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

జల్సాలకు అలవాటు పడిన నిందితులు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని పలుచోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. దొంగతనం చేసిన బంగారాన్ని కొన్న జ్ఞానేశ్వరి బంగారం దుకాణం గాంద

కల్పవృక్ష వాహనంపై కైవల్య ప్రదాత

తిరుమల, సెప్టెంబర్ 30: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శుక్రవారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

కల్పవృక్ష వాహనం- ఐహిక ఫల ప్రాప్తి

క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం శ్రీవారు దర్శనమిచ్చారు.

రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబు, పేష్కార్ శ్రీహరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల నడిగడ్డలో వైయస్సార్ గల్లీ దవాఖాన : ఎమ్మెల్యే రవిచంద్రకిషోర్ రెడ్డి

అమరావతి, సెప్టెంబర్ 30: ఎమ్మెల్యే సొంత నిధులతో నంద్యాల నడిగడ్డలో వైయస్సార్ గల్లీ దవాఖాన ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులను అందించనున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి దవాఖానను ప్రారంభించి ప్రసంగించారు. ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం అన్నారు. శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దవాఖానలో వైద్య నిపుణులు డాక్టర్ ఎల్ నాగేశ్వర రావు వైద్య సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, శిల్పా మహిళ బ్యాంక్ చైర్మన్ నాగిని రవిసింగా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ లు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

లక్నేపల్లిలో చిన్నారిపై కుక్క దాడి.. చెవికి తీవ్ర గాయం

వరంగల్, సెప్టెంబర్ 30: వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామంలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన హస్తం లావణ్య భూజంగం దంపతులకు చెందిన రెండు సంవత్సరాల పాపను కుక్క కరిచింది. ఈ ఘటనలో కుక్క పాప చెవిని పట్టుకుని లాగడంతో చెవిలో సఘభాగం తెగిపోయింది. దీంతో పాప పడిన బాధను చూసి స్థానికులు సైతం కంటతడి పెట్టుకున్నారు. పాపను వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాప బంధువులు విషయాన్ని మండల అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ విషయాన్ని బయటకు (విలేకరులకు) పొక్కకుండా చూడాలని ఓ అధికారి అనటం గమనార్హం.

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్‌తో మంత్రి శ్రీనివాస్ గౌడ్ భేటీ

గుజరాత్, సెప్టెంబర్ 30: జాతీయ క్రీడలు జరుగుతున్న అహ్మదాబాద్‌లో కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాగూర్‌తో తెలంగాణ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ భేటీ అయ్యారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో క్రీడాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ప్రగతిపై ఆయన కేంద్ర మంత్రికి వివరించారు.

రాష్ట్రంలో ప్రత్యేక క్రీడా పాలసీ తీసుకొచ్చి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం, ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు, ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ అందిస్తున్న వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోయారు.ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్న అంశంపై కేంద్రమంత్రి ఆశ్చర్యపోయారు. కామన్ వెల్త్ క్రీడల్లో దేశంలో రెండో స్థానంలో నిలిచినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ భేటీలో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఉన్నారు.

"చింతన్ బైఠక్"లో అర్ధ వార్షిక పురోగతి , విజయాలను సమీక్షించిన శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: కేంద్ర రేవులు, నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈ రోజు ఢిల్లీలో మంత్రిత్వ శాఖ 'చింతన్ బైఠక్ ' కు అధ్యక్షత వహించారు. అన్ని ప్రధాన రేవుల ఫైర్ పర్సన్లు, పోర్టులు, షిప్పింగ్ అండ్ వాటర్ వేన్ (ఎంఓపిఎస్ డబ్ల్యు) మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇతర విభాగాల ఉన్నతాధికారులు ఈ బైఠక్ కు హాజరయ్యారు. అసెట్ మానిటైజేషన్; నేషనల్ స్ట్రాస్ట్రక్చర్ పైప్ లైన్; గత బైఠక్ లలో ప్రతి పోర్టు గుర్తించిన సృజనాత్మక ప్రాజెక్టుల అమలు , ఓడరేవుల్లోని అన్ని వే బ్రిడ్జి ల ఆటోమేషన్; ఈ ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం స్థితి వంటి భారత ప్రభుత్వ వివిధ చొరవలు, కార్యక్రమాల పురోగతి ప్రధాన అంశాలుగా ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా శ్రీ సోనోవాల్ బ్లూ ఎకనామిని అభివృద్ధి, ప్రభుత్వ మొత్తం వ్యయ లక్ష్యాలను చేరుకోవడానికి వీలుగా మంత్రిత్వ శాఖ మూలధన వ్యయ లక్ష్యాలను సాధించడం పై చర్చించారు. అన్ని ప్రధాన ఓడరేవులు కూడా తమ అందుబాటులో ఉన్న భూమిని గరిష్టంగా వినియోగించుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలి. వ్యాపారంలో రాబోయే అవసరాలను తీర్చడానికి , భవిష్యత్తు అవసరాలు , పెట్టుబడులకు వాటిని సిద్ధం చేయడానికి ఒక భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలి.

సముద్ర రంగంలో హరిత పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి అన్ని ఓడరేవులు అనేక కార్యక్రమాలు చేపట్టినందున, గ్రీన్ షిప్పింగ్ ను ప్రోత్సహించడం , ఓడరేవు కార్యకలాపాల నుండి కార్బన్ ఉనికిని తగ్గించడంపై దృష్టి సారించాలని సమావేశంలో చర్చించారు.

ఓడల నుండి వ్యర్థాల కోసం తీర రిసెప్షన్ సదుపాయాన్ని అభివృద్ధి చేయడం, పునరుత్పాదక ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం, నౌకాశ్రయాల ఓడలకు తీర విద్యుత్తును అందించడం, అన్ని ఓడరేవుల వద్ద ఆయిల్ స్పిల్ రెస్పాన్స్ (టైర్ -1) సామర్థ్యాలను సృష్టించడం, టెర్మినల్ డిజైన్, అభివృద్ధి , ఆపరేషన్ లో సుస్థిర విధానాలను చేర్చడం, ఓడరేవుల ప్రాంగణాల్లో పచ్చదనాన్ని పెంచడం మొదలైన వివిధ గ్రీన్ పోర్ట్ చొరవల గురించి కూడా చర్చించారు. .

ఈ సమావేశం సందర్భంగా శ్రీ సోనోవాల్ మాట్లాడుతూ, 'ఈ చింతన్ బైఠక్ సమావేశం సందర్భంగా జరిగిన విస్తృత చర్చలు 'రిఫార్మ్, పెర్ఫార్మ్ అండ్ ట్రాన్స్ ఫార్మ్' అనే మంత్రంతో కూడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతను సాకారం చేయడం కోసం మారిటైమ్ విజన్ 2030 , విజన్ డాక్యుమెంటు 2047 తో ముడిపడి ఉన్నాయి. అని అన్నారు. ఓడరేవుల వద్ద ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నందున, మన నౌకాశ్రయాల పనితీరు మెరుగుపడుతోందని ఆయన అన్నారు. మన ఓడ రేవులను అభివృద్ధి చేయడానికి, ఆధునీకరించడానికి మన ప్రధాన మంత్రి ఓడరేవు ఆధారిత అభివృద్ధి దార్శనికతను అమలు చేయడానికి మన ప్రణాళిక ను సాఫీగా, త్వరగా అమలు చేయడానికి రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు ఇది ఎంతో తోడ్పడుతుంది.

గత 'చింతన్ బైఠక్' లో చర్చించిన ప్రతి పెద్ద ఓడ రేవుకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిని ఆయన సమీక్షించారు, అవి అన్నీ సకాలంలో పూర్తి అయ్యేలా దృష్టి పెట్టాలనిఅన్ని ఓడ రేవుల అధికారులను ఆదేశించారు.

" ఈ ఆర్థిక మార్పులను సాధించే మార్గాలను శక్తివంతం చేయడం , దోహదం చేయడం ఓడరేవులు, షిప్పింగ్ , జలమార్గాల మంత్రిత్వ శాఖగా మన పాత్ర, ఈ చింతన్ బైఠక్' ద్వారా, సముద్ర రంగ ఉత్తమ భావాలు కలిసి వచ్చాయి, తద్వారా మనమందరం వివిధ సవాళ్లు , అవకాశాలను చర్చించి, నిర్ణయించుకోవచ్చు '' అని శ్రీ సోనోవాల్ ఉద్ఘాటించారు.

అక్టోబర్ 2వ తేదీ నుంచి అక్టోబర్ 31వ తేదీవరకు ప్రత్యేక కార్యక్రమం గురించి మంత్రి ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కు మద్దతునిచ్చేందుకు మనం అన్ని ప్రయత్నాలు చేయాలని అన్నారు. ఈ క్రమం లో మనం ఓడరేవు పరిసరాలను 'జహా స్వచ్ఛత- వహా ప్రభుతా' గా చక్కగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ ప్రత్యేక ప్రచారంలో పెండింగ్ లో ఉన్న అంశాలను పరిష్కరించాలని ఆయన అన్నారు. స్వచ్ఛత అభియాన్ పై పర్యవేక్షణ కు ఒక కమిటీని కూడా తాను నియమిస్తానని ఆయన చెప్పారు.

ఈ చింతన్ బైఠక్ సందర్భంగా జిఈఎమ్ ప్రొక్యూర్ మెంట్ పై సవిస్తరమైన చర్చ కూడా జరిగింది. సీనియర్ అధికారులు జిఈఎమ్ ప్లాట్ ఫారం నుంచి కొనుగోలుకు సంబంధించి తమ ఆందోళనలు, సూచనలను పంచుకున్నారు, దీనిపై మంత్రి మాట్లాడుతూ, 'జిఈఎమ్ అంతరాయం లేకుండా , మరింత సమ్మిళితంగా మారడం కోసం మనం ఒక ప్రతిపాదనను సబ్మిట్ చేద్దాం '' అని పేర్కొన్నారు.

ప్రయాణికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ న్యూఢిల్లీ క్యాపిటల్- ముంబై సెంట్రల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తక్కువ కేలరీలతో మిల్లెట్ రిచ్ రీజినల్ మెనూ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: కొత్తగా ప్రవేశపెడుతున్న గాంధీనగర్ క్యాపిటల్- ముంబై సెంట్రల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు 30 సెప్టెంబర్ 2022న ప్రారంభించబడుతుంది. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ రైలులో ఆరోగ్య స్పృహతో తక్కువ కేలరీలు గల మిల్లెట్ రిచ్ రీజినల్ మెనూ అందుబాటులో ఉంటుంది.

గాంధీనగర్ క్యాపిటల్ నుండి మహారాష్ట్ర రాజధాని ముంబైకి అంటే ముంబై సెంట్రల్ వరకు హై ఎండ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణం యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అనుభవం. ఈ సర్వీసు 30 సెప్టెంబర్ 2022న ప్రారంభమైన తర్వాత 1.10.2022 నుండి అందరికీ అందుబాటులో ఉంటుంది. ఇండియన్ రైల్వేస్ ప్రొఫెషనల్ క్యాటరింగ్ సర్వీసెస్ విభాగం అంటే ఐఆర్‌సిటిసి రైలు సర్వీసు ప్రారంభ రోజునుంచి ప్రతిరోజు ప్రయాణీకులకు గొప్ప వంటకాల అనుభవాన్ని అందిస్తుంది.

ప్రతిష్టాత్మకమైన సెమీ హై స్పీడ్ రైలులో ఖాతాదారులకు ఇష్టమైన, రుచికరమైన వంటకాలను అందించడానికి భారతీయ రైల్వే సిద్ధంగా ఉంది. రైలు సొగసైన డిజైన్ మరియు రూపురేఖలు గుజరాత్ మరియు మహారాష్ట్ర నుండి జర్నీ చేసే ప్రయాణికులను ఆకర్షిస్తాయి. అలాగే ఈ మెనూ దేశంలోని ఇతర ప్రాంతాల ప్రయాణీకుల అంచనాలను కూడా అందుకుంటుంది.

ఈ మార్గంలో ప్రయాణించే ప్రీమియం బిజినెస్ మరియు కార్పొరేట్ సెగ్మెంట్‌లో..రాగి, భాగర్, తృణధాన్యాలు, ఓట్స్, ముయెస్లీ మొదలైన వాటితో తయారు చేసిన హెల్త్ కాన్షియస్ మరియు తక్కువ కేలరీల ఆహార పదార్థాలు మెనూలో అంతర్భాగంగా ఉంటాయి. అలాగే ముంబై-గుజరాత్ విభాగంలో ఉపవాసం/ జైనులు/ సీనియర్ పోషకుల ప్రాధాన్యతపై కూడా రైల్వే దృష్టి పెట్టింది. అందుకే మెనూలో సాబు దానా, భాగర్ మరియు పండ్ల నుండి తయారుచేసిన వంటకాలు ఉన్నాయి.

2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా జరుపుకోనున్నాము. ఈ నేపథ్యంలో వందే భారత్ రైలు కోసం రూపొందించిన మెనూ 2023 సంవత్సరం థీమ్‌తో సమకాలీకరించబడింది. ఏప్రిల్ 2021లో తీర్మానాన్ని ఆమోదించి 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడం ద్వారా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశం ఈ చొరవను నడిపించింది.

రైలులో ప్రయాణించే పిల్లల కోసం హెల్తీ మాల్ట్ పానీయాలు ప్రీమియం రైలులో పరిచయం చేయబడుతున్నాయి.

స్థానిక రైతుల నుండి సేకరించిన వేరుశెనగతో "పీనట్ చిక్కీ"ను స్థానిక బ్రాండ్‌లతో చాక్లెట్ బార్‌లను మార్చడం బీ వోకల్, గో లోకల్ ఐడియాలజీలో భాగంగా చూడబడుతోంది.

రైలు షెడ్యూల్ సమయాలకు అనుగుణంగా ప్లాన్ చేయబడిన మెనూలో "క్వాలిటీ ఫస్ట్" అనే నినాదంతో మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, హై-టీ, లంచ్ మరియు డిన్నర్ ఉన్నాయి.ఐఆర్‌సిటిసి నడుపుతున్న ముంబై అహ్మదాబాద్ కార్పోరేట్ తేజస్ రైళ్లతో సమానంగా అన్నివర్గాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన మరియు సమర్థులైన నిపుణులతో ఆతిథ్యం అందిస్తోంది.

అభివృద్ధిని చూసే టీఆర్ఎస్‌లో చేరికలు : మంత్రి మల్లారెడ్డి

కీసర, సెప్టెంబర్ 30 : తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం భోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు శుక్రవారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు.మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి గులాబీ కండువాలు గప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హయాంలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి రాష్ట్రంలో కోట్లాది రూపాయలతో అనేక రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో మరెక్కడా జరుగడం లేదన్నారు. యావత్ దేశ ప్రజలు కేసీఆర్‌ను దేశానికి నాయకత్వం వహించాలని కోరుతున్నారన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధికి ఇటు కాంగ్రెస్, బీజేపీలకు నిద్ర పట్టడం లేదని మంత్రి ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలకు భవిష్యత్ ఉండదని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిర, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, భోగారం కో-ఆప్షన్ సభ్యుడు దబ్బి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రెండు గేట్లు ఎత్తివేత

నారాయణపేట, సెప్టెంబర్ 30: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కాగా, మక్తల్ మండలం సంగంబండ వద్ద చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్స్ రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతం నుంచి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరున్నది.

దీంతో అధికారులు రిజర్వాయర్ రెండు గేట్లు ఎత్తి 3,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2.3 టీఎంసీల నీరు నిల్వ ఉంది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంకా వరద ప్రవాహం పెరుగొచ్చని అధికారులు తెలిపారు.

ఇంద్రకీలాద్రిలో ఫిట్స్ వచ్చి కుప్పకూలిన భక్తుడు.. ఆస్పత్రికి తరలిస్తుండగా..!

అమరావతి, సెప్టెంబర్ 30: ఇంద్రకీలాద్రిపై ఓ భక్తుడు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఇంద్రకీలాద్రి పై దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. సుమారు 45 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి రూ.500 టిక్ తీసుకుని క్యూ లైన్ మార్గంలో దర్శనానికి వచ్చారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో దుర్గమ్మ దర్శనానికి క్యూలైన్ మార్గంలో వేచి ఉండగా ఫిట్స్ వచ్చి పడిపోయాడు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వెంటనే అతనికి సపర్యలు చేశారు. ఆపై ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భక్తుడు చనిపోయాడు. భక్తుడు హైదరాబాద్‌కు చెందిన మూర్తిగా గుర్తించారు.

శాస్త్ర, సాంకేతికాభివృధిని ఏకీకృతం చేయగల "సైన్స్ లీడర్లు" అవసరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా); భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ మంత్రి (స్వతంత్ర హోదా); ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణు విద్యుత్, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు న్యూ ఢిల్లీ లో మాట్లాడుతూ, పౌరులతో పాటు వివిధ రంగాల అవసరాలను పరిష్కరించడానికి సమాజంలోని శాస్త్ర, సాంకేతికాభివృధిని ఏకీకృతం చేయగల, "సైన్స్ లీడర్లు" అవసరమని అన్నారు.

"బిల్డింగ్-సైన్స్-లీడర్స్-ప్రోగ్రాం" ప్రారంభించిన అనంతరం డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు అందించడంతోపాటు, తమ కార్యాలయాలు, గృహ సామర్థ్యాలలో ప్రజల ప్రయోజనాల కోసం సైన్స్ ను అందించడానికి, శాస్త్రవేత్తలు ముందంజలో ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

భారతదేశంలోని శాస్త్ర, సాంకేతిక రంగం సామాజిక అవసరాలు తీర్చడంలో మరింత ప్రాధాన్యతనిస్తోందని తెలియజేస్తూ, దీనికి ఒక మంచి ఉదాహరణ గా తీర ప్రాంతాల్లో తుఫాను అంచనాల కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగించడాన్ని పేర్కొనవచ్చునని, డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. అదేవిధంగా, ఇండియా స్టాక్ పై నిర్మించిన యునైటెడ్-పేమెంట్-ఇంటర్-ఫేస్ (యు.పి.ఐ) వంటి సాంకేతికత ప్రతి ఒక్కరికీ చెల్లింపులు చేయడం లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. యు.పి.ఐ. అనేది "మొబైల్-మాత్రమే-ప్రపంచం" కోసం రూపొందించబడిన ప్రపంచంలోని ఏకైక ఏ.పి.ఐ-ఆధారిత పరస్పరం పనిచేసే వాస్తవ-సమయ డబ్బు బదిలీ వేదిక అని కూడా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

'బిల్డింగ్-సైన్స్-లీడర్స్-ఇన్-ఇండియా' ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేయడానికి, అందించడానికి, కెపాసిటీ-బిల్డింగ్-కమిషన్, భారత ప్రభుత్వ ప్రధాన సాంకేతిక సలహాదారు (పి.ఎన్.ఏ) కార్యాలయం, సెంటర్-ఫర్-టెక్నాలజీ, ఇన్నోవేషన్-అండ్-ఎకనామిక్-రీసెర్చ్ (సి.టి.ఐ.ఈ.ఆర్) మరియు అహ్మదాబాద్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఐ.ఎస్.ఆర్.ఓ) పాత్రను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు.

'బిల్డింగ్-సైన్స్-లీడర్స్-ఇన్-ఇండియా' అనేది ల్యాబ్ లకు నాయకత్వం వహిస్తున్న లేదా నాయకత్వ పాత్రలు మరియు పరిశోధనా సంస్థల భవిష్యత్ డైరెక్టర్ పదవులను చేపట్టే అవకాశం ఉన్న శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన సహకార కార్యనిర్వాహక అభివృద్ధి కార్యక్రమం అని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలలో కమ్యూనికేషన్, డిజైన్ థింకింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వంటి కీలక సామర్థ్యాలు మెరుగుపడతాయని, ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమం మొదటి బ్యాచ్ లో భారత ప్రభుత్వంలోని 7 శాస్త్రీయ విభాగాలు ? డి.ఎస్.టి., డి.బి.టి., ఐ.ఎస్.ఆర్.ఓ., డి.ఏ.ఈ., సి.ఎస్.ఐ.ఆర్., ఎం.ఓ.ఈ.ఎస్., ఎం.ఓ.ఈ.ఎఫ్.సి.సి. భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. విభాగాల్లోని శాస్త్రవేత్తలు ఒకరితో ఒకరు కలిసి పనిచేసేలా చూసుకోవడం కూడా ఈ సమన్వయ విధానం లక్ష్యం.

ఈ కార్యక్రమం రెండు దశల్లో రూపొందించబడింది. మొదటి దశ- (ఆన్‌లైన్): సెప్టెంబర్ 7, 8 తేదీల్లో రెండు రోజుల ఆన్-లైన్ కార్యక్రమం కాగా, రెండవ దశ (వ్యక్తిగతంగా): సెప్టెంబర్, 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇస్రో, బెంగుళూరు లో నాలుగు రోజుల ప్రత్యక్ష కార్యక్రమం.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : మంత్రి పువ్వాడ

ఖమ్మం, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో పలు డివిజన్ లలో రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ శ్రీనివాస నగర్ లో రూ.45 లక్షలు, 32వ డివిజన్ గ్రైన్ మార్కెట్ రోడ్ లో రూ.45 లక్షలు మొత్తం రూ.90 లక్షాలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు గజ్జెల లక్ష్మీ, దొన్వాన్ సరస్వతి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

కల్పవృక్ష వాహనసేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

తిరుమల, సెప్టెంబర్ 30: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇవాళ కల్పవృక్ష వాహనసేవలో నాలుగు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆవిష్కరించారు. వీటిలో వైఖానసాగమ శాస్త్రాల్లో అత్యంత ప్రామాణికమైన 'వాసాధికారః', 'యజ్ఞాధికారః', 'ఖిలాధికారః' అనే గ్రంథాలను వైఖానస ఆగమశాస్త్ర సంరక్షణలో భాగంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆచార్యులు వీటిని పరిష్కరించి ముద్రించారు.మరో గ్రంథం సప్తగిరి మాసపత్రిక విశ్రాంత సంపాదకులు జూలకంటి బాలసుబ్రహ్మణ్యం రచించిన తిరుమల క్షేత్రగాథ కూడా ఉంది. శ్రీవారి దర్శన విధానం, చూడవలసిన అద్భుత ప్రదేశాలు, దర్శించవలసిన పుణ్యతీర్థాలు, ప్రత్యేక స్థలాల గురించిన వివరాలు ఉన్నాయని వ్యాసకర్తలు తెలిపారు.

19వ రోజుకు చేరుకున్న అమరావతి రైతుల మహాపాదయాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: అమరావతి నుంచి అరసవెల్లి సూర్యదేవరా ఆలయం వరకు అమరావతి రైతులు చేపట్టిన మహా పాదయాత్ర ఇవాళ 19వ రోజుకు చేరుకుంది. ఏలూరు జిల్లా దెందులూరు మండలం పెరుగుగూడెం నుంచి పాదయాత్ర మొదలైంది. ఇవాళ తిమ్మాపురం మీదుగా ద్వారకాతిరుమల వరకు పాదయాత్ర కొనసాగనుంది. దారిపొడవునా యాత్రకు గ్రామస్థులు పూలవర్షంతో భారీ ఘనస్వాగతం పలుకుతున్నారు. జై అమరావతి.. జైజై అమరావతి అంటూ నినాదాలు చేస్తున్నారు.యాత్రలో పాల్గొంటున్న వైద్య విద్యార్థులు మాట్లాడుతూ అమరావతి అందరికి అందుబాటులో ఉండే రాజధా ని అని అన్నారు. కొందరి కోసం కాదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ అమరావతికి అంగీ కరించి అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు.

స్వచ్ఛతా ప్రచారాన్ని ప్రారంభించిన కెవిఐసి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: అనేక సందర్భాలలో దేశ పౌరులందరికీ స్వచ్ఛతకు, పారిశుద్ధ్యానికి సంబంధించిన సందేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్‌ను న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో ప్రారంభిస్తూ, కేవలం స్వచ్ఛత కలిగిన భారతదేశం మాత్రమే మహాత్మా గాంధీ జయంతి రోజున ఉత్తమ నివాళులను అర్పించగదని ప్రధానమంత్రి అన్నారు.

దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ మిషన్‌ను జాతీయ ఉద్యమంగా అక్టోబర్ 2, 2014న ప్రారంభించారు.

ప్రధానమంత్రి ఈ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) తన పూర్తి సామర్థ్యంతో, పరిపూర్ణ సంకల్పంతో పని చేస్తోంది. ఈ విషయమై, కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ స్వచ్ఛత ప్రచారాన్ని ప్రారంభించి, న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద పరిశుద్ధమైన, స్వచ్ఛమైన పరిసరాలను కల్పించాలన్న తన సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

ఇంతకు ముందు, ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17, 2022న ప్రజలకు పారిశుద్ధ్యం పట్ల అవగాహనను కల్పించేందుకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణ్ రాణె నాయకత్వంలో కమిషన్ కేంద్ర కార్యాలయంలోని అధికారులు, సిబ్బందితో కలిసి కెవిసి చైర్మన్ జుహూ బీచ్ వద్ద స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు.

తోపనపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

మహబూబాబాద్, సెప్టెంబర్ 30(నేటినిజం ప్రతినిధి): వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తోపనపల్లి గ్రామంలోని దళిత కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

గ్రామ సర్పంచ్ ఫకీర్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ తాసిల్దార్ కె. రాజ్ కుమార్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీ ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని, ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి సాధించాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ ఫలాలను ఉపయోగించుకొని ఎస్సీ ఎస్టీ ప్రజలు విద్యా ఉద్యోగ అవకాశాలలో ముందుండాలని కోరడం జరిగింది. ఎస్సీ ఎస్టీ ప్రజలపై వివక్షత చూపిన దాడులు చేసిన దౌర్జన్యం చేసిన అస్పృశ్యత కుల వివక్షత చూపితే అట్టి వారిపై చట్టపరంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎస్సీ ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులు అయిన రోడ్లు, స్ట్రీట్ లైట్లు,డ్రైనేజీ,విద్య వైద్య సదుపాయాలు కనీస వసతులను మెరుగుపరచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపియం శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్యామలాదేవి, ఉప సర్పంచ్ బండారి సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శిరీష,సి ఆర్ పి రమేష్,

అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి,జిల్లా కార్యదర్శి. ఈదునూరి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు తెలంగాణ శ్రీనివాస్ నాయక్,కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఐక్యం కాకుండా కులాల పేరుతో పేదలను చీల్చుతున్న దోపిడీ వర్గాలు

మహబూబాబాద్, సెప్టెంబర్ 30(నేటినిజం ప్రతినిధి): భారతదేశంలో దోపిడి పాలకవర్గాలు పేదలను ఐక్యం కాకుండా కులాల పేరుతో చీల్చుతున్నారని సిపిఐ (ఎంఎల్) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు అఖిల భారత రైతు కూలి సంఘం మండల అధ్యక్షుడు గుగులోత్ పూల్ సింగ్ అధ్యక్షతన కుల నిర్మూలన అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. వృత్తుల ఆధారంగా ఏర్పడిన కులం క్షేమంగా బలపడి విస్తరించి వటవృక్షంగా ఎదిగిందని అన్నారు. తమ దోపిడిని యధాతథంగా కొనసాగించటానికి మన దేశంలోని బూర్జువా పాలకవర్గం పార్టీలు అనేక రహస్యం ఒప్పందాలు కుట్రలతో బిజెపి లాంటి హిందూ మత ముసుగులో మరింత భరితెగించి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధన సమాజం స్ఫూర్తితో దళితులపై దాడులు హత్యలను ఖండిస్తూ నిరంతరం చైతన్యంతో పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు ఉద్యమాలు బలపడి ఉద్యమిస్తే మతోన్మాద శక్తులను తరిమి కొట్టొచ్చు అని అన్నారు. సమరశీల పోరాటాల ద్వారా కులాలన్ని నిర్మూలించాలని అన్నారు. శాస్త్రీయ హేతువాద భావాలను ప్రచారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు గ్రామ గ్రామాన కుల నిర్మూలన అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద సబ్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు .రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఓట్ల కోసం కుల రాజకీయాలు చేయటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిక్షం,అబ్బయ్య,శంబయ,కొమరయ్య,వీరస్వామి,వెంకన్న,లక్ష్మి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పునరుత్పాదక ఇంధనం,ఆహార భద్రత వంటి రంగాలలో సన్నిహిత సబంధాలను కలిగి ఉంది- కేంద్ర మంత్రి డాక్టర్‌జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: సింగపూర్ ప్రధానమంత్రి కార్యాలయంలో మంత్రి గా ఉన్న శ్రీ లోహ్‌ఖుమ్ యాన్ ప్రస్తుతం ఇండియాలో రెండు రోజుల పర్యటనలో ఉన్నారు. ఆయన కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ (స్వతంత్ర) భూ విజ్ఞాన శాస్త్ర (స్వతంత్ర) , పి.ఎం.ఓ శాఖ , సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పెన్షన్లు, అణుఇంధనం, అంతరిక్ష శాఖ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌ను ఈరోజు న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ కార్యాలయంలో కలుసుకున్నారు.

సింగపూర్ ప్రధానమంత్రి కార్యాలయంలో మంత్రి గా, సింగపూర్ పబ్లిక్ సర్వీస్ డిపార్టమెంట్ లో? శాస్వత కార్యదర్శిగా ఉన్న లోహ్ ఖుమ్ యాన్ నాయకత్వంలోని సింగపూర్ ఉన్నతస్థాయి ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ డాక్టర్ జితేంద్ర సింగ్, ఇండియా -సింగపూర్‌ల కీలకమైన ఫిన్‌టెక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైబర్ భద్రత, నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ పరిష్కారాలు, పునరుత్పాదక ఇంధనవనరులు, ఆహార భద్రత వంటి రంగాలలో సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నట్టు చెప్పారు.

సింగపూర్ హైకమిషనర్ సైమన్‌వాంగ్ , ఉభయపక్షాల మధ్య జరిగిన ప్రతినిధి వర్గ స్థాయి చర్చలలో పాల్గొన్నారు. -

ఇండియా -సింగపూర్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరువైపులా అద్భుత ఫలితాలను ఇస్తోందని, ఈ ముఖ్యమైన బంధాన్ని వాణిజ్యం, రక్షణ, శాస్త్రవిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు, విద్య ,పాలన, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ రంగాలలో మరింత బలోపేతం చేసుకునేందుకు ఎదురుచూస్తున్నట్టు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

ఇండియా -సింగపూర్ తొలి మినిస్టీరియల్ సమావేశం 2022 సెప్టెంబర్ 17న న్యూఢిల్లీలో జరిగిందని, ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఈ సమావేశం జరిగిందని ఆయన అన్నారు. ఇది అద్భుతమైన సమావేశమని, ఇండియా -సింగపూర్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాల ప్రత్యేకతకు ఇది నిదర్శనమని ఆయన అన్నారు. ఇది వినూత్న రంగాలలో ఇరుదేశాలమధ్య భాగస్వామ్య సహకారానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అన్నారు.

ఇండియా ,సింగపూర్‌లు ఎన్నో అంతర్జాతీయ ప్రాధాన్యత గల విభిన్న అంశాలపై సమ్మిళిత దృక్పథాన్ని కలిగి ఉన్నాయమి. అలాగే ఈ ఉభయ దేశాలూ జి-20, కామన్‌వెల్త్, ఐఒఆర్ ఎ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) ఈస్ట్ ఏసియా సమ్మిట్, ఐఒఎన్ ఎస్ (ఇండియన్ ఓషన్ నావల్ సింపోసియం) వంటి పలు గ్రూపులలో భాగస్వాములుగా ఉన్నాయి. 2005లో సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సిఇసిఎ) దరిమలా ఈ సంబంధాలు 2015 లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సింగపూర్ సందర్శన దరిమలా వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి ఎదిగాయి. ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమై 50 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి సింగపూర్ పర్యటించారు.

సింగపూర్ మంత్రి లోహ్ ఖుమ్ యాన్ , కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తో మాట్లాడుతూ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్.డి.ఐ)ని ఈక్విటీ రూపంలో ఇండియాకు తరలించే విషయంలో 2021-22 సంవత్సరంలో సింగపూర్ ప్రధాన దేశంగా ఉందని అన్నారు. సింగపూర్ నుంచి ఇండియాకు 2022 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం 16 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉండగలదని అంచనా.

సివిల్ సర్వీసుల ఎక్స్ఛేంజ్ కార్యక్రమం, పి.ఎం. ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతలు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శించే ఏర్పాటు అంశాన్ని ఉభయ పక్షాలూ చర్చించాయి. ద ఫ్యూచర్ ఆఫ్ వర్క్, వర్క్‌ఫోర్స్ అండ్ వర్క్‌ప్లేస్ ఆఫ్ సింగపూర్ సంస్థలు డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహించనున్న ఇండియా -2047 తో కలసి సన్నిహితంగా పనిచేసేందుకు అంగీకరించాయి.

అంతకు ముందు, రెండో ద్వైపాక్షిక సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. దీనికి డిఎఆర్‌పిజి సెక్రటరీ శ్రీ వి.శ్రీనివాస్, సింగపూర్ ప్రధానమంత్రి కార్యాలయంలో మంత్రి, సింగపూర్ పబ్లిక్ సర్వీస్ డిపార్టమెంట్ (పిఎస్‌డి) శాశ్వత కార్యదర్శి లోహ్ ఖుమ్‌యాన్ లు ఉభయులూ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఉభయపక్షాలూ పాలనా సంస్కరణలకు సంబంధించి తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకున్నారు. ఇండియా తరఫున సుపరిపాలన ఇండెక్స్, నేషనల్ ఈ గవర్నెన్స్ సర్వీసులు అందించడం, సిపిజిఆర్ ఎఎంఎన్ గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. సింగపూర్ వైపు సర్వీస్ డెలివరీ బెంచ్‌మార్కింగ్ స్టడీ,పౌరుల ఆధారిత పబ్లిక్ సర్వీసులు, భవిష్యత్ లోపని, శ్రామిక శక్తి, భవిష్యత్ పని ప్రదేశం గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు.

డిఎఆర్ పిజి కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్సనల్ మేనేజ్ మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రంగాలలో ఇండియా -సింగపూర్ ల మధ్య కుదిరిన అవగాహనా ఒప్పందం (ఎం.ఒ.యు) గురించి తెలియజేశారు. 2018 జూన్ 1న ఈ ఎం.ఓ.యుపై సంతకాలు జరిగాయి. ప్రజాసేవలను అందుబాటులోకి తేవడం, మానవ వనరుల నిర్వహణ, ప్రభుత్వ రంగ సంస్థల సంస్కరణ, నాయకత్వం, టాలంట్ డవలప్‌మెంట్, ఈ గవర్నెన్స్, డిజిటల్ గవర్నమెంట్ వంటి అంశాలలో పరస్పర సహకారానికి కీలక అంశాలుగా గుర్తించారు. 2018 జూన్ లో ఈ ఎం.ఓ.యుపై సంతకాల అనంతరం ఉభయ పక్షాలూ 2021 జూలై 6న తొలి రౌండ్ ద్వైపాక్షిక సమావేశాన్ని కోవిడ్ మహమ్మారి కారణంగా వర్చువల్ పద్ధతిలో నిర్వహించినట్టు ఆయన చెప్పారు..

ఈ ఎం.ఓ.యు, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, వర్క్‌షాప్‌లద్వారా, సదస్సులు, సమావేశాల ద్వారా సమాచారాన్ని వంచుకోవడం, నిపుణుల చేత ఉపన్యాసాలు ఇప్పించడం, సామర్థ్యాల నిర్మాణం, ఉభయ దేశాలకూ ఉమ్మడి ప్రయోజనం కలిగించే అంశాల విషయంలో పరిశోధనను ముందుకు తీసుకుపోవడం, ప్రభుత్వ అధికారులకు శిక్షణ ఇవ్వడం వంటి వాటికి దోహదపడనున్నది. సమావేశం ముగింపు సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఉభయ పక్షాలూ ప్రజా పాలన, పాలనా సంస్కరణల విషయంలో అత్యుత్తమ విధానాల పై ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం కొనసాగించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే వాటి సమూనాలను రూపొందించి అమలు చేసేందుకుగల సాధ్యాసాధ్యాలను ఉభయ దేశాలూ పరిశీలించవచ్చని అన్నారు.

జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల హబ్ కార్యక్రమాలపై షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అవగాహన సదస్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల హబ్ అమలు చేస్తున్న కార్యక్రమాలు, మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 2022 సెప్టెంబర్ 28న సదస్సు నిర్వహించింది. సదస్సులో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం ఏర్పాటైన పార్లమెంట్ స్థాయి సంఘం అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కిరీట్ ప్రేమ్‌జీభాయ్ సోలంకి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన దాదాపు 300 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సదస్సుకు హాజరయ్యారు. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఔఎఐ) చైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గౌరంగ్ దీక్షిత్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన సదస్సులో కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి మెర్సీ ఎపావో కీలకోపన్యాసం చేశారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఔత్సాహిక మరియు ఇప్పటికే పరిశ్రమలు నిర్వహిస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు,రుణ సంస్థలు, జెమ్ , గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, ట్రిఫెడ్ , ట్రైఫెడ్ మొదలైన వాటిపై అవగాహన పొందేందుకు సదస్సు సహకరించింది.

జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల హబ్ అమలు చేస్తున్న కార్యక్రమాలను ఉపయోగించుకుని గుజరాత్ రాష్ట్రానికి చెందిన షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ప్రయోజనం పొందాలని డాక్టర్ సోలంకి సూచించారు. వ్యాపార కార్యక్రమాలను ప్రారంభించేందుకు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యత ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని సదస్సుకు హాజరైన బ్యాంకర్లను ఆయన కోరారు. దీనివల్ల వ్యాపార విస్తరణలో ఎలాంటి సమస్యలు ఎదురుకావని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచించిన విధంగా ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా మారేందుకు యువత కృషి చేయాలని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు.

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సదస్సులో పాల్గొన్నాయి. విక్రేత నమోదు ప్రక్రియ మరియు సేకరిస్తున్న ఉత్పత్తులు/సేవలు తదితర అంశాలను సంస్థల ప్రతినిధులు వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు యెస్ బ్యాంక్ వంటి ఆర్థిక సంస్థలు కూడా ఈ సదస్సులో పాల్గొన్నాయి. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగానికి సంబంధించిన వివిధ రుణ పథకాలను వివరాలు అందించారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు అందిస్తున్న సహకారం, అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల వివరాలను జెమ్,కేవీఐసి, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లాంటి ఇతర ప్రభుత్వ సంస్థలు వివరించాయి. ఈ సదస్సులో జఆజంఓ నమోదు, జెమ్ రిజిస్ట్రేషన్‌ల అంశంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సహకారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

భారత ఆర్థిక వ్యవస్థ సమ్మిళిత వృద్ధి కోసం నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ హబ్ (ఔూఆఱ) పథకాన్ని కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. సామర్థ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వ కొనుగోళ్లలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనేలా చూసేందుకు వ్యవస్థాపకత శక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా పథకం అమలు జరుగుతున్నది.

దేశ ఆర్థిక వ్యవస్థలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల పాత్ర కీలకం గా ఉంటుంది. సమగ్ర అభివృద్ధి కోసం యువతలో వ్యవస్థాపకత ప్రోత్సహించడానికి మరియు ఆత్మ నిర్భర్ భారత్ సాధనలో భాగస్వాములను చేసేందుకు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన వారిని ప్రోత్సహించేందుకు కేంద్రీకృత ప్రయత్నాలు అమలు జరగాల్సి ఉంటుంది.

దేశ ఆర్థికాభివృద్ధి కోసం సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. స్థిరమైన వృద్ధి కోసం సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను బలోపేతం చేయడానికి మరియు ప్రపంచ విలువ ఆధారిత వ్యవస్థ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు పోటీ పడేలా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటయ్యే రాష్ట్ర స్థాయి సమావేశాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై వారికి అవగాహన కల్పించి వారి పరిధులను విస్తరించేందుకు సహాయపడతాయి.

సాఫ్ట్ వేర్ రంగంలో అక్టోబర్1న మెగా జాబ్ సెలక్షన్ డ్రైవ్

మెదక్, సెప్టెంబర్ 30: నేటినిజం ప్రతినిధి):స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో సాఫ్ట్ వేర్ రంగంలో అక్టోబర్ 1 న మెగా జాబ్ సెలక్షన్ డ్రైవ్ నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021-22 విద్యాసంవత్సరంలో ఏం.పి .సి. ఎంఈసీ లో 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పేద, మధ్య తరగతి విద్యార్థులు జీవితంలో త్వరగా సెటిల్ అగుటకు ఇదొక సువర్ణావకాశమని ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పదవ , ఇంటర్మీడియట్ మెమో నకలు, ఆధార్ కార్డు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తో జాబ్ మేళా కు హాజరై ఊఅఒ ఽవఇష్ట ఽవవ వెబ్ సిట్ లో ముందుగా పేరు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అట్టి అభ్యర్థులకు కెరీర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహిస్తారని, అందులో ఎంపికైన వారికి వ్యాసరచన పోటీ ఉంటుందని అన్నారు. అందులో ఎంపికైన వారికీ హెచ్.ఆర్. ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేసి ఆఫర్ లెటర్ ఇస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ ఒక సంవత్సరం పాటు శిక్షణ ఇస్తుందని, అందులో మొదటి ఆరు మాసాలు ఇంటివద్దనే శిక్షణకు లాప్ టాప్ అందిస్తూ ఇంటర్నెట్ చార్జీలు చెల్లిస్తుందని తెలిపారు. తరువాతి ఆరు నెలలు హెచ్.సి.ఎల్ క్యాంపస్ లో ఇంటర్న్ షిప్ చేయవలసి ఉంటుందని, ఆ కాలంలో అభ్యర్థికి నెలకు 10 వేల చొప్పున డబ్బులు చెల్లిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఐతే HCL Tech Bee శిక్షణకు అభ్యర్థులు ఒక లక్ష 18 వేలు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు యాక్సిస్ బ్యాంక్ నుండి ఆఫర్ లెటర్ అందజేసి ఋణం పొంది ఉద్యోగంలో చేరిన తరువాత జీతం నుండి ఈ.ఏం.ఐ. రూపంలో చెల్లించవచ్చని ఆయన తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థి ఉద్యోగిగా మారిన అనంతరం సంవత్సరానికి 1 లక్షా 72 వేల నుండి 2 లక్షల 20 వేల వరకు వార్షిక వాహనం పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

అంతేగాక అభ్యర్థులు ఇంటర్మీడియేట్ విద్యార్హతలో మిగిలిపోకుండా BITS pilani, SASTRA, AMITY వంటి విశ్వవిద్యాలయాల లో ఉన్నత విద్య నభ్యసించుటకు HCL కంపెనీ ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. BITS pilani లో 4 సంవత్సరాల కాలపరిమితి గల రెండు కోర్సులు ఉన్నాయని అవి B.Sc (Designing & Computing) and B.Sc (Engineering and Science) . నాలుగు సంవత్సరాల కోర్సుకు 2 లక్షల 42 వేల రుసుము చెల్లించవలసి ఉంటుందని, అందులో 50 శాతం ఊఅఒ తిరిగి అందజేస్తుందన్నారు. అలాగే ఖాయాఖీం విశ్వవిద్యాలయం నుండి ఃఅం లేదా ంఓఎజ విశ్వవిద్యాలయం నుండి ఃఱం, ఃఅనీఎ కోర్సులో చేరవచ్చని ఈ చక్కని అవకాశాలను జిల్లా యువత అందిపుచ్చుకొని ఉన్నత చదువులు లేదా ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడవచ్చని, వివరాలకు మెదక్ లోని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణను సంప్రదించవలసినదిగా కలెక్టర్ హరీష్ సూచించారు.

ఆహార, అనారోగ్య విషయాలపై పూర్తి అవగాహన

మెదక్, సెప్టెంబర్ 30: నేటినిజం ప్రతినిధి):ఫుడ్ పాయిజన్ పై తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 30 వరకు ఎస్సి,ఎస్టీ, బి.సి. మైనారిటీ, సాధారణ వసతి, గురుకులు, మోడల్ పాఠశాలలో పనిచేయుచున్న వంట సిబ్బందికి, వార్డెన్ లకు, స్టాఫ్ నర్స్ లకు , ప్రధానాచార్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి జెంలా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి కలుషిత ఆహార నివారణ చర్యలు, నాణ్యమైన భోజన వసతులు, వసతి గృహ నిర్వహణపై తీసుకోవలసిన జాగ్రత్తలపై నర్సాపూర్ లోని తెలంగాణా మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విజిలెన్స్ అధికారి గౌస్, డాక్టర్ మణికంఠ చేత శిక్షణ ఇప్పించి ఆహార, అనారోగ్య విషయాలపై పూర్తి అవగాహన కలిగించామని జెంలా తెలిపారు.

దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన బతుకమ్మ పండుగ

మెదక్, సెప్టెంబర్ 30: నేటినిజం ప్రతినిధి):మహిళల సాంస్కృతిక వికాసం ఆవిష్కరించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమై దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఎస్సి, ఎస్టీ, బి.సి., మైనారిటీ , సహకార శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అలిగిన బతుకమ్మ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా శాఖలతో పాటు మహిళా ఉద్యోగినులతో కలిసి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొనే ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. 9 రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా 7వ రోజు శనివారం వేపకాయల బతుకమ్మను రెవిన్యూ, కార్మిక, మెప్మా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని, ఇట్టి కార్యక్రమంలో ఎప్పటిలాగే మహిళలు, ఉద్యోగినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమాధికారి జెంలా, బి.సి.అభివృద్ధి అధికారి కేశురం, సహాయ బి. సి. అభివృద్ధి అడికారి నాగరాజ్ గౌడ్, బతుకమ్మ సమన్వయాధికారి రాజి రెడ్డి, వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

పాపాలు చేసి దేవుడికి కానుకలిస్తే సరిపోద్దా? ప్రజలకు ఏం సమాధానం చెబుతారు: పొన్నాల

కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గుజరాత్‌లోని గాంధీనగర్ స్టేషన్‌లో ఆకుపచ్చ జెండా నుచూపి, రైలును ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గాంధీనగర్-ముంబయి వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు కు గాంధీనగర్ స్టేషన్ లో ఆకుపచ్చ జెండా ను చూపించి ఆ రైలు ను ప్రారంభించారు. అక్కడి నుండి కాలూపుర్ రైల్ వే స్టేషన్ వరకు అదే రైలు లో ఆయన ప్రయాణించారు.

ప్రధాన మంత్రి గాంధీ నగర్ స్టేషను కు చేరుకొన్నప్పుడు, ఆయన వెంట గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, గుజరాత్ గవర్నరు శ్రీ ఆచార్య దేవవ్రత్, రైల్ వేస్ శాఖ కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ మరియు గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి శ్రీ హర్ దీప్ సింహ్ పురీ ఉన్నారు. ప్రధాన మంత్రి వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 రైలు పెట్టెల ను పరిశీలించారు; అలాగే ఆ రైలు లో ఉన్న సదుపాయాల ను ఆయన గమనించారు. శ్రీ నరేంద్ర మోదీ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు 2.0 యొక్క లోకోమోటివ్ ఇంజను యొక్క కంట్రోల్ సెంటర్ ను కూడా పరిశీలించారు.

ఇది జరిగిన తరువాత ప్రధాన మంత్రి గాంధీనగర్ మరియు ముంబయి ల మధ్య రాక పోక లు జరిపే వందే భారత్ ఎక్స్ ప్రెస్ తాలూకు కొత్త, ఉన్నతీకరించిన వర్షను కు పచ్చ జెండా ను చూపెట్టి, అదే రైలు లో అక్కడ నుండి కాలూపుర్ రైల్ వే స్టేషన్ వరకు ప్రయాణించారు. ప్రధాన మంత్రి రైల్ వేస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, మహిళా నవపారిశ్రామికవేత్తలు, పరిశోధకులు మరియు యువజనులు సహా తన తోటి ప్రయాణికుల తో ముచ్చటించారు కూడాను. ఆయన వందే భారత్ రైళ్ళ ను విజయవంతం చేయడం కోసం కఠోరం గా శ్రమించిన శ్రమికులు, ఇంజినీర్ లు మరియు ఇతర సిబ్బంది తో కూడా మాట్లాడారు.

గాంధీనగర్, ముంబయి ల మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 గేమ్ చేంజర్ గా నిరూపణ కాగలదు; అంతేకాకుండా భారతదేశం లోని రెండు ప్రధాన వ్యాపార కేంద్రాల మధ్య కనెక్టివిటీ కి ప్రోత్సాహాన్ని కూడా అందించగలదు. దీనితో గుజరాత్ లో వ్యాపార సంస్థ ల యజమానుల కు ముంబయి కి వెళ్ళేటప్పుడు, అక్కడి నుండి తిరిగి వచ్చేటప్పునడు విమాన యానాన్ని పోలిన సౌకర్యాలు దక్కగలవు. వారికి విమాన సర్వీసుల కు చెల్లించే ఖరీదైన చార్జీల ను చెల్లించవలసిన అగత్యమూ తలెత్తదు. గాంధీనగర్ నుండి ముంబయి వరకు వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 రైలు ద్వారా ఒక వైపు ప్రయాణానికి ఇంచుమించు 6-7 గంటల సమయం పట్టవచ్చని అంచనా.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 అనేక చక్కనైనటువంటి మరియు విమాన యానం వంటి అనుభూతి ని అందిస్తుంది అని చెప్పాలి. దీనిలో దేశీయం గా అభివృద్ధిపరచిన ట్రైన్ కలిషన్ అవాయిడన్స్ సిస్టమ్ ? 'కవచ్' సహా ఉన్నత అత్యాధునిక సురక్ష సౌకర్యాల ను జతపరచడమైంది.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 రైలు అధిక ఉన్నతమైనటువంటి మరియు మెరుగైనటువంటి సౌకర్యాల తో ముస్తాబైంది. కేవలం 52 సెకనుల లో దీని గతి 0 నుండి 100 కిలో మీటర్ లు ప్రతి గంట కు అందుకోగలుగుతుంది; మరి అలాగే దీని అధికతమ వేగం ఒక్కొక్క గంట కు 180 కిలో మీటర్ ల వరకు ఉండగలదు. ఇదివరకటి వర్షన్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు బరువు 430 టన్నులు ఉండగా, దానితో పోలిస్తే ఈ ఉన్నతమైన వందే భారత్ ఎక్స్ ప్రెస్ యొక్క బరువు 392 టన్నులు ఉంటుంది. దీనిలో వై-ఫై కంటెంట్ ఆన్-డిమాండ్ సౌకర్యాన్ని కూడా చేర్చడం జరిగింది. ప్రయాణికుల కు సమాచారాన్ని మరియు వినోదాన్ని అందించడం కోసమంటూ ప్రతి ఒక్క రైలు పెట్టె లోనూ 32 అంగుళాల తెర ఉంటుంది. అదే మునుపటి రైలు లో అయితే, ప్రతి రైలు పెట్టె లో 24 అంగుళాల తెర ఉండింది. వందే భారత్ ఎక్స్ ప్రెస్ సరికొత్త వర్షను పర్యావరణ అనుకూలత ను కూడా కలిగి ఉంటుంది. దీని లో అమర్చిన ఎయర్ కండిషనర్ లు 15 శాతం అధిక విద్యుత్తు ను ఆదా చేయగలుగతాయి అన్నమాట. అంతేకాకుండా, ఈ రైలు పెట్టెల లో ట్రాక్షన్ మోటారు యొక్క ధూళి కి తావు ఉండనటువంటి స్వచ్ఛమైన ఎయర్ కూలింగ్ ను కల్పించినందువల్ల దీనిలో ప్రయాణం మరింత హాయి ని అందించనుంది. ఇంతకు ముందు ఎగ్జిక్యూటివ్ క్లాస్ ప్రయాణికుల కు మాత్రమే అందించిన సైడ్ రిక్లాయినర్ సీటు సదుపాయాన్ని ఇక అన్ని తరగతుల లోను అందుబాటు లోకి తీసుకు రావడం జరుగుతుంది. ఎగ్జిక్యూటివ్ కోచ్ లో 180 డిగ్రీ లు తిరిగే సీట్ ల అదనపు సౌకర్యాన్ని కల్పించడమైంది.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ యొక్క నూతన డిజైన్ లో, గాలి ని శుభ్రపరచడం కోసం రూఫ్-మౌంటెడ్ పేకేజ్ యూనిట్ (ఆర్ఎమ్ పియు) లో ఒక ఫోటో- కేటెలిటిక్ అల్ట్రావాయలెట్ ఎయర్ ప్యూరిఫికేశన్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడమైంది. ఈ వ్యవస్థ ను చండీగఢ్ లో గల సెంట్రల్ సైంటిఫిక్ ఇన్ స్ట్రుమెంట్స్ ఆర్గనైజేశన్ (సిఎస్ఐఒ) సిఫారసు కు అనుగుణం గా ఆర్ఎమ్ పియు యొక్క రెండు చివరల లో అమర్చడమైంది. తత్ఫలితం గా బయటి తాజా గాలి ని మరియు తిరిగి వచ్చే గాలి ని జల్లెడపట్టి శుభ్రపరచడానికి వీలు ఉంటుంది.

గోలి మోహన్ చొరవతో కొండాపూర్ చేరుకున్న రాకేష్ మృతదేహం

-గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): చేతికొందిచ్చిన కొడుకు తమకు చేదోడు వాదోడుగా ఉంటాడనుకుంటే విగత జివి అయి తీరను దుఃఖాలను మిగిల్చి కానరాని లోకాలకు వెళ్లిన ఘటన కొండాపూర్ లో చోటు చేసుకుంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వంకాయల శ్రీనివాస్ బాలలక్ష్మి కి ఇద్దరు కూతుర్లు,ఒక కొడుకు ఉండగా కూతుళ్లకు వివాహం చేసేందుకు అప్పు చేయడంతో పాటు తల్లి ఆరోగ్యం బాగా లేకపోవడం నిరుపేద కుటుంబం కావడంతో గల్ఫ్ బాట పట్టిన రాకేష్ ప్రమాదవశాత్తు అక్కడ మృతి చెందడంతో కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.గత ఆగస్టు నెల 16 వ తేదీన చనిపోయాడని వార్తరావడంతో కన్నీరు మున్నూరుగా రోదనలకు గురైన కుటుంబ సభ్యులుగల్ఫ్ నుండి మృతదేహం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలువురు నాయకులు దగ్గరికి తిరిగిన ఏలాంటి స్పందన రాకపోవడంతో కొడుకు ఆఖరి చూపైన చూసుకుంటామా లేదా అనే రోదనలకు గురైన కుటుంబ సభ్యులుఆకుటుంబానికి తెలిసిన ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ ను సంప్రదించండి అని తెలపడంతో వెంటనే అక్కడికి చేరుకొని, అన్నా ఆపదలో ఉన్నాం అని సమస్యను వివరించగానే మలేషియా ప్రభుత్వంతో మాట్లాడి పది రోజుల్లో శుక్రవారం కొండాపూర్ గ్రామానికి రాకేష్ మృతదేహం చేరింది.అన్నా అనగానే స్పందించి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి కొడుకు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి ఆఖరి చూపును చూపివ్వడానికి సహకరించిన డాక్టర్ గోలి మోహనకు మృతుని కుటుంబ సభ్యులు, యువకులుగ్రామస్తులతోపాటు, మండల వాసులు కృతజ్ఞతలు తెలిపారు.పుత్ర శోకంతో రోదిస్తున్న తల్లి కడసారి తన కొడుకుని చివరి చూపు చూస్తామో లేదో అనుకున్న సమయంలో డాక్టర్ గోలి మోహన్ పెద్దకొడుకుల రాకేష్ ముఖాన్ని వాళ్ళ అమ్మకు చూపించడం జరిగింది ఒకసారిగా రాకేష్ అమ్మ విలవిస్తూ మీరు లేకుంటే ఈరోజు నా కొడుకు ముఖాన్ని చూసుకునే దాన్ని కాదని గోలి మోహన్ ని పట్టుకొని ఏడ్చింది దానితో గ్రామంలో ప్రజలంతా ఒక్కసారిగా కన్నీరు మున్నేరు అయ్యారు

యువ ఎస్సీల 4వ జాతీయ సదస్సు.. పోలీస్ ఎక్స్-పో ప్రారంభ వేడుకలో ఇవాళ ప్రసంగించిన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి శ్రీ నిత్యానంద రాయ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: దేశంలోని యువ పోలీసు సూపరింటెండెంట్ల 4వ జాతీయ సదస్సు, పోలీస్ ఎక్స్ పో ప్రారంభ కార్యక్రమంలో ఇవాళ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ నిత్యానంద రాయ్ ప్రసంగించారు. పోలీసు పరిశోధన-అభివృద్ధి సంస్థ (బీపీఆర్ అండ్ డి) డైరెక్టర్ జనరల్‌సహా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల డైరెక్టర్/ఇన్‌స్పెక్టర్/డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరళ్లతోపాటు కేంద్ర సాయుధ బలగాల (సీఏపీఎఫ్), కేంద్రీయ పోలీసు సంస్థల (సీపీవో) ఇన్‌స్పెక్టర్/డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరళ్లు, పోలీసు శాఖలోని యువ పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్పీ), కమాండెంట్లు, పరిశ్రమల ప్రతినిధులు, పలువురు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ- పోలీసు పరిశోధన-అభివృద్ధి సంస్థను ప్రశంసించారు. ఈ సదస్సుకు "సైబర్ నేరాల నిర్వహణ-డ్రోన్లు-డ్రోన్ల నిరోధంపై పరిశోధన-ఆవిష్కరణ" అంశాన్ని ఇతివృత్తంగా ఎంచుకోవడం ప్రస్తుత కాలానికి ఎంతయినా సందర్భోచితమని 'బీపీఆర్ అండ్ డి'ని ఆయన అభినందించారు. ఈ సంస్థ ప్రారంభం నుంచీ ఉత్తమ పద్ధతులు, ప్రమాణాలను ప్రోత్సహిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. తద్వారా సామర్థ్యంతోపాటు మౌలిక సదుపాయాలను నిర్మాణం, పాలన-సంస్కరణాత్మక సంస్కరణలు, ఆధునికీకరణ, పోలీసు వ్యవస్థ ఉన్నతీకరణలో పాలు పంచుకుంటున్నదని గుర్తుచేశారు. దేశ సేవలో 52 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని ఈ సంస్థ పూర్తిచేసుకున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా శాంతిసామరస్యాలకు భరోసా కల్పనలో, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు మార్గదర్శకత్వం వహించడమే కాకుండా తగిన మద్దతివ్వడంలో 'బీపీఆర్ అండ్ డి' కృషి ఆదర్శప్రాయమని మంత్రి కొనియాడారు.

ప్రభుత్వ పాలనలో పోలీసులు అత్యంత కీలక భాగం మాత్రమేగాక ప్రజా జీవనంలోని ప్రతి రంగంలో వారు తమ ఉనికిని చాటుకుంటుంటారని శ్రీ నిత్యానంద రాయ్ అన్నారు. పోలీసులు జాతీయ శాంతిసామరస్యాల పరిరక్షణతోపాటు సురక్షిత వాతావరణం కొనసాగేందుకు భరోసా కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. తద్వారా దేశ ప్రగతి ప్రయాణంలో విడదీయరాని భాగంగా కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. చట్టాన్ని అమలు చేసే మన సంస్థలు రెండు కోణాల్లో మార్పులను నేడు ప్రత్యక్షంగా చూస్తున్నాయని పేర్కొన్నారు. నానాటికీ పెరుగుతున్న కొత్త నేర సవాళ్ల పరిష్కారంలో సాంకేతికత అనునరణ, నేర నమూనాలను మెరుగ్గా గుర్తించడంలో కృత్రిమ వేధన్సు తదితరాల వినియోగం ఇందులో మొదటి కోణమని చెప్పారు. ఇక వేగంగా మారిపోతున్న నేర ధోరణులు, నేర పద్ధతులపై అంతే వేగంగా అవగాహన పెంచుకుంటూ వాటిపై కఠిన చర్యలు తీసుకోవడం రెండో కోణమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞాన పురోగమనాన్ని నేరగాళ్లు విస్తృతంగా వాడుకుంటూ సమాజానికి తీవ్రస్థాయిలో ముప్పు కలిగించడంసహా సవాళ్లు విసురుతున్నారని శ్రీ రాయ్ అన్నారు. ఈ సవాళ్లను పరిష్కరించడం, నేరస్థులకన్నా చట్టాల అమలు సంస్థలను సాంకేతికంగా ముందువరుసలో ఉంచడం, పౌరుల జీవితాలతోపాటు మౌలిక సదుపాయాలను రక్షించడం నేటి తక్షణావసరమని స్పష్టం చేశారు. సైబర్ దాడులు, రాన్సమ్-వేర్ దాడులు, గుర్తింపు అపహరణ, మౌలిక సదుపాయాల విచ్ఛిన్నం వంటివి సైబర్ రక్షణ రంగంలో ఎదురయ్యే నేరాలలో కొన్ని ప్రధాన విభాగాలని ఆయన అన్నారు.

సైబర్ నేరాలు, దాడులు సామాన్యుల జీవితాలపై పెను ప్రభావం చూపుతున్నాయని హోంశాఖ సహాయమంత్రి అన్నారు. అంతేకాకుండా సమాజాల మధ్య అశాంతి-అపనమ్మకం సృష్టికి, విద్వేష వ్యాప్తికి, సైబర్ మోసాలకు, నకిలీ-కల్పిత వార్తల వ్యాప్తికి సామాజిక మాధ్యమాలను కొందరు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో మన చట్టాల, చట్టం అమలు సంస్థల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సైబర్ నేరాల విచారణ-సైబర్ దాడుల నిరోధంపై మంత్రిత్వశాఖ నిశితంగా దృష్టి సారిస్తోందని చెప్పారు. నేరాలు, ఘోరాలను ఎదుర్కొనడం కోసం వ్యూహాత్మక సంస్థల ఏర్పాటుకు, దోషులపై నిర్దిష్ట వ్యవధిలో విచారణ కోసం మన న్యాయవ్యవస్థ మెరుగుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. పెరుగుతున్న సైబర్ నేరాల కేసులను సమన్వయంతో, సమర్థంగా పరిష్కరించేందుకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' (ఐ4సి)ని ఏర్పాటు చేసిందని శ్రీ రాయ్ గుర్తుచేశారు. ఈ సమన్వయం కేంద్రంలో ఏడు భాగాలుండగా, జాతీయ సైబర్ పరిశోధన-ఆవిష్కరణల కేంద్రం (బీపీఆర్ అండ్ డి) కీలకమైనదని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఆర్థిక మోసాలలో డబ్బు కోల్పోయిన పౌరులకు సకాలంలో సత్వర సహాయం దిశగా ప్రభుత్వం '1930' ఉచిత ఫోన్ సంబరుతో ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదులు నమోదు చేసేందుకు ఒక పోర్టల్‌ను కూడా ప్రారంభించిందని ఆయన చెప్పారు.

కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో సైబర్ నేరాల సవాళ్లను ఎదుర్కొనడంపై తమ శాఖ పూర్తి నిబద్ధతతో ఉందని శ్రీ నిత్యానంద రాయ్ చెప్పారు. ఇందులో భాగంగా దేశంలోని 16,347 పోలీస్ స్టేషన్లలో నేరాలు-నేరగాళ్ల పర్యవేక్షణ నెట్‌వర్క్-వ్యవస్థ (సీసీటీఎన్ఎస్) అమలవుతున్నదని చెప్పారు. అంతేకాకుండా 99 శాతం స్టేషన్లలో 100 శాతం ఎఫ్ఐఆర్‌లు నేరుగా నమోదవుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి అవుట్ పోస్ట్ స్థాయిదాకా మౌలిక వసతుల కల్పన పూర్తయిందన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై విశ్లేషణాత్మక ఉపకరణాల సృష్టి కూడా 40 శాతం వరకూ పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు.

మన అంతర్గత, సరిహద్దు, మారుమూల ప్రాంతాల భద్రతను బలోపేతం చేసే విషయంలో డ్రోన్ల వినియోగం ప్రయోజనకరం కాగలదని హోంశాఖ సహాయమంత్రి అన్నారు. ఈ మేరకు వాటిని యుద్ధ కార్యకలాపాలతోపాటు నిఘా, మారుమూల ప్రాంతాల్లో సమాచార మార్పిడి తదితరాల కోసం వాడుకోవచ్చునని ఆయన సూచించారు. అంతేగాక మందులు, ఆహారం, నిత్యావసరాల రవాణా, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో అన్వేషణ-రక్షణ కార్యకలాపాల్లోనూ వినియోగించుకునే వీలుందన్నారు. భారత్ డ్రోన్ ఉత్సవం ప్రారంభం సందర్భంగా డ్రోన్ల వినియోగం విప్లవాత్మకం కాగలదని, వ్యవసాయ రంగ ఆధునికీకరణ దిశగా ఇదొక కొత్త అధ్యాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించడాన్ని గుర్తుచేశారు. అలాగే డిజిటల్ విధానంలో ఆస్తుల గుర్తింపు-నమోదు కూడా సాగుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో డ్రోన్ సేవల ద్వారా గ్రామాల్లో భూసార పరీక్ష ప్రయోగశాలల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను కూడా సృష్టించవచ్చునని పేర్కొన్నారు. దీనికి అదనంగా రైతులు, మత్స్యకారులు తమ ఉత్పత్తులను కనీస నష్టంతో సకాలంలో సరఫరా, రవాణా చేయడంలోనూ డ్రోన్లు సాయం చేస్తాయన్నారు. అదేవిధంగా పెద్దగా శ్రమించకుండానే పంటలపై పురుగుమందుల పిచికారీ కూడా సులభం కాగలదని చెప్పారు. కాగా, పరిశోధన ఆధారిత పరిష్కారాల రూపకల్పన దిశగా విద్యాసంస్థలు, పరిశ్రమలు, చట్టాల అమలు సంస్థల మధ్య 'బీపీఆర్ అండ్ డి' ఇప్పటికే సమన్వయం సృష్టించిందని ఆయన తెలిపారు.

అహ్మదాబాద్‌లో 36వ జాతీయ క్రీడలకు ప్రధానమంత్రి శ్రీకారం దేసర్‌లో ప్రపంచ స్థాయి 'స్వర్ణిమ్ గుజరాత్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని' ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో 36వ జాతీయ క్రీడలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేసర్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ స్థాయి "స్వర్ణిమ్ గుజరాత్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని" కూడా ప్రారంభించారు. అనంతరం దేశం నలుమూలల నుంచి ఈ జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. జాతీయ క్రీడల ప్రారంభం సందర్భంగా నెలకొన్న ఉత్కంఠభరిత వాతావరణం మాటలకు అందని అనుభవమని ఆయన అభివర్ణించారు. ఇంతటి మహత్తర క్రీడా వేడుకలోని అనుభూతి, శక్తిని వర్ణించేందుకు మాటలు చాలవన్నారు. దేశంలోని 35000కుపైగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల నుంచి 7000 మందికిపైగా అథ్లెట్లు, 15000 మందికిపైగా ఆటగాళ్లు పాల్గొంటున్న ఈ క్రీడలతో 50 లక్షల మందికిపైగా విద్యార్థులు ప్రత్యక్షంగా సంధానితమై ఉండటంకన్నా అద్భుత, అపూర్వ అనుభూతి మరేముంటుందంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు.

"ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా మైదానంలో... ప్రపంచ స్థాయిలోని నవయువ భారతదేశంలో అతిపెద్ద క్రీడోత్సవమిది! మరి ఇలాంటి అద్భుత, ఘనమైన వేడుకల శక్తి కూడా అంతే అసాధారణంగా ఉంటుంది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. జాతీయ క్రీడాగీతంలోని ముఖ్యమైన "జుడేగా ఇండియా - జీతేగా ఇండియా" పదాలను ఆయన ఒక నినాదంలా పలుకగా, హాజరైన ప్రతి ఒక్కరూ గళం కలిపే మైదానాన్ని ఉర్రూతలూగించారు. క్రీడాకారుల వదనాల్లో తొణికిసలాడుతున్న ఆత్మవిశ్వాసం భవిష్యత్ భారత క్రీడా స్వర్ణయుగానికి నాందిగా అభివర్ణించారు. అతి తక్కువ వ్యవధిలో అత్యంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడంపై గుజరాత్ ప్రజల సామర్థ్యాన్ని కూడా ఆయన ప్రశంసించారు.

నిన్న అహ్మదాబాద్‌లో నిర్వహించిన భారీ డ్రోన్ ప్రదర్శనను ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఇలాంటి దృశ్యాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారని, గర్వపడుతున్నారని అన్నారు. "డ్రోన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని జాగ్రత్తగా ఉపయోగించడం గుజరాత్‌ను, భారతదేశాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది" అని ప్రధానమంత్రి అభిప్రాయపడ్డారు. జాతీయ క్రీడలు-2022 అధికార చిహ్నమైన ఆసియా సింహం 'సవాజ్' గురించి వ్యాఖ్యానిస్తూ- భారత యువత మానసిక దృఢత్వాన్ని, క్రీడా రంగంలోకి దూకడంలో వారి నిర్భీకతకు ఈ చిహ్నం నిదర్శనమన్నారు. అంతర్జాతీయ యవనికపై ఎదుగుతున్న నవ భారతావనికి ఇది ప్రతీకగా అభివర్ణించారు.

స్టేడియం విశిష్టత గురించి ప్రధాని ప్రస్తావిస్తూ- ఇతర క్రీడా ప్రాంగణాలు కొన్ని క్రీడా సదుపాయాలకే పరిమితమని, సర్దార్ పటేల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మాత్రం ఫుట్‌బాల్, హాకీ, బాస్కెట్‌బాల్, కబడ్డీ, బాక్సింగ్, లాన్ టెన్నిస్ సహా పలు క్రీడలకు సౌకర్యాలు కల్పించబడ్డాయని ఆయన అన్నారు. "ఒకవిధంగా ఇది దేశం మొత్తానికీ ఆదర్శప్రాయం. ఇంతటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు ఉన్నపుడు క్రీడాకారుల మనోబలం కూడా ఇనుమడిస్తుంది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నవరాత్రి వేడుకలలో ఆనందాన్ని ఆస్వాదించాలని జాతీయ క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులకు సూచించారు. దుర్గామాత ఆరాధనకు మించి గర్బా వంటి నృత్యకళా రీతులు ఈ ఉత్సవాల్లో అందర్నీ అలరిస్తాయన్నారు. "ఈ కళకు తనదైన గుర్తింపుంది" అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

జాతి జీవనంలో క్రీడల ప్రాముఖ్యాన్ని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. "మైదానంలో ఆటగాళ్ల విజయాలు.. క్రీడా రంగంలో వారి బలమైన ప్రతిభా ప్రదర్శన ఇతర రంగాల్లోనూ దేశం సాధించాల్సిన విజయాలకు మార్గం సుగమం చేస్తాయి. మృదువైన క్రీడాశక్తి భారతదేశ కీర్తిప్రతిష్టలను అనేక రెట్లు పెంచుతుంది" అన్నారు.

అలాగే "క్రీడలకు సంబంధించి నేనెప్పుడూ నా మిత్రులకు నేనిలా చెబుతుంటాను- కార్యాచరణతోనే విజయానికి పునాది పడుతుంది! అంటే- మీరు నాంది పలికిన క్షణమే విజయం కూడా మీతోపాటు అడుగు కలుపుతుంది. ముందడుగు వేయడంలో స్ఫూర్తిని మీరు వీడనంత కాలం విజయం మీ వెన్నంటే ఉంటుంది."

క్రీడా రంగంలో సాధించిన ప్రగతిని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావిస్తూ- ఎనిమిదేళ్ల కిందట భారత క్రీడాకారులు పాల్గొనే అంతర్జాతీయ క్రీడా పోటీల సంఖ్య వందకన్నా తక్కువగానే ఉండేదని గుర్తుచేశారు. అయితే, భారత ఆటగాళ్లు పాల్గొనే అంతర్జాతీయ క్రీడా పోటీల సంఖ్య నేడు 300కుపైగా పెరిగిందని తెలిపారు. ఈ మేరకు "ఎనిమిదేళ్ల కిందట భారత ఆటగాళ్లు కేవలం 20-25 రకాల క్రీడల్లో మాత్రమే పోటీపడేవారు. ఇప్పుడు మన దేశ క్రీడాకారులు దాదాపు 40 రకాల క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో పోటీపడుతున్నారు. ఇవాళ పతకాల సంఖ్యతోపాటు భారత కీర్తిప్రతిష్టలు కూడా దశదిశలా ప్రకాశిస్తున్నాయి" అని ప్రధాని తెలిపారు.

కరోనా సమయంలోనూ క్రీడాకారుల ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా చూశామని ప్రధానమంత్రి అన్నారు. "క్రీడల కోసం మేం క్రీడాస్ఫూర్తితో కృషి చేశాం... 'టాప్స్' వంటి పథకాలతో ఏళ్ల తరబడి ఉద్యమ తరహాలో సిద్ధమయ్యాం. ప్రముఖ క్రీడాకారుల విజయాల నుంచి భవిష్యత్ క్రీడాకారుల సృష్టిలో 'టాప్స్' కీలకపాత్ర పోషిస్తోంది" అని వివరించారు. ఒలింపిక్ క్రీడలకు సంబంధించి భారతదేశం 2021లో నిర్వహించిన టోక్యో ఒలింపిక్స్-2020లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిందని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఈ ఏడాది థామస్ కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విజయం సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. అలాగే వివిధ అంతర్జాతీయ పోటీల్లో దివ్యాంగ క్రీడాకారుల విజయాలను కూడా ఆయన ప్రశంసించారు. ఈ క్రీడా పునరుజ్జీవనంలో పురుష, మహిళా క్రీడాకారులు సమాన సంఖ్యలో బలమైన ప్రాతినిధ్యం వహించడంపై హర్షం వెలిబుచ్చారు.

ఈ విజయాలు గతంలో అసాధ్యమైనవి కాకపోయినా క్రీడా నైపుణ్యానికి బదులు దేశంలో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలినందున సత్ఫలితాలు సాధ్యం కాలేదని ప్రధాని అన్నారు. ఈ నేపథ్యంలో "మేం ప్రక్షాళన చేపట్టి, యువతరం కలలుగనేలా వారిలో ఆత్మవిశ్వాసం నింపాం" అని ఆయన చెప్పారు. నేటి నవభారతం కేవలం విధాన నిర్ణయాలను మాత్రమే నమ్ముకోలేదని ప్రధాని గుర్తుచేస్తూ- దేశంలోని యువతరంతో కలిసి ముందడుగు వేశామని తెలిపారు. సుదృఢ భారతం, క్రీడా భారతం వంటి పథకాలు ప్రజా ఉద్యమాలై ఇందుకు ప్రతీకగా నిలిచాయని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. అంతేకాకుండా గత ఎనిమిదేళ్లలో క్రీడలకు బడ్జెట్ కేటాయింపు దాదాపు 70 శాతం పెరిగినట్లు ప్రధాని పేర్కొన్నారు. దీంతో ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు తోడ్పడే అదనపు వనరులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దేశంలో క్రీడా విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాకుండా ప్రతి మూలనా అత్యాధునిక క్రీడా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రధాని వ్యాఖ్యానించారు. మరోవైపు రిటైర్డ్ ఆటగాళ్ల జీవిత సౌలభ్యానికీ కృషి చేస్తున్నామని శ్రీ మోదీ తెలిపారు. ఇందులో భాగంగా వారి అనుభవాలను నవతరం వినియోగించుకునేలా కసరత్తు చేస్తున్నామన్నారు.

భారతదేశ నాగరికత, సంస్కృతి గురించి ప్రస్తావిస్తూ- వేల ఏళ్లుగా భారత వారసత్వం, ప్రగతి ప్రయాణంలో క్రీడలు కూడా ఒక భాగంగా ఉంటున్నాయని ప్రధానమంత్రి అన్నారు. "స్వాతంత్ర్య అమృత కాలంలో దేశం తన వారసత్వంపై సగర్వంగా ఈ సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తోంది" అన్నారు. దేశంలో పెల్లుబికే ఉత్సాహం, కృషి కేవలం ఒక క్రీడకే పరిమితం కాలేదని ఆయన గుర్తుచేశారు. 'కలరిపయట్టు', యోగాసనాల వంటి భారతీయ క్రీడలు కూడా అంతర్జాతీయ ప్రాముఖ్యం సంతరించుకుంటున్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు "జాతీయ క్రీడల వంటి భారీ పోటీలలో ఈ క్రీడలకు స్థానం లభించడం నాకెంతో సంతోషంగా ఉంది" అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులనుద్దేశించి- "నేను ఒక విషయం ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. మీరు

జీవేత్ శరదః శతం

(అక్టోబరు 1వ తేదీ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా)

ప్రస్తావన :

"జీవిత శరదః శతం"– సంస్కృతంలో "జీవేత్ శరద్ శతం" అంటే "మీరు 100 సంవత్సరాల జీవితాన్ని గడపండి!" పుట్టినరోజుల వంటి సందర్భాలలో పెద్దల ఆశీర్వాదం ఇది. దీనిని అనుసరించి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వృద్ధాప్యం ఒక శాపం కాదు వరం అంటూ దానికి అవకాశం ఇచ్చే విధంగా డిసెంబరు 14, 1990న, అక్టోబరు 1వ తేదీని అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా నిర్ణయించాలని తీర్మానం 45/106లో సమోదు చేసింది. అక్టోబరు 1, 1991న మొదటిసారిగా సెలవుదినం ప్రకటించ బడింది. ఈ నేపథ్యంలో వృద్ధాప్యంలో అడుగుపెట్టిన ప్రతి పౌరుడు ఎదుర్కొనే సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించే విధంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఏర్పడింది. ఆనాటి నుండి వృద్ధుల పక్షాన వారి బాగోగులను చూచే విధంగా చర్యలను చేపట్టి తద్వారా వృద్ధులను ప్రభావితం చేసే సమస్యల గురించి అవగాహన పెంచడం జరుగుతుంది. గతంలో వృద్ధులు సమాజానికి చేసిన సేవలను గుర్తించి వారిని అభినందించాల్సిన రోజుగా కూడా అక్టోబరు 1వ తేదీ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ రోజును సెలవు దినంగా యునైటెడ్ స్టేట్స్, కెనడాలో నేషనల్ గ్రాండ్ పేరెంట్స్ డే అలాగే చైనాలో డబుల్ నైన్త్ ఫెస్టివల్ జపాన్‌లో వృద్ధుల దినోత్సవాన్ని గౌరవిస్తుంది. ఈ ఆచారం అనేది వృద్ధాప్య సంస్థలు, వృద్ధాప్యంపై ఐక్యరాజ్యసమితి కార్యక్రమం యొక్క దృష్టి పెట్టి వారి సమస్యల పరిష్కారం కోసం అందులో ముఖ్యంగా వృద్ధ మహిళల యొక్క పునరుద్ధరణ రచనలు కోవిడ్–19 పాండమిక్ ఇప్పటికే ఉన్న అసమానతలను తీవ్రతరం చేసింది, గత మూడు సంవత్సరాలుగా సాంఘిక ఆర్థిక, పర్యావరణ, ఆరోగ్య, వాతావరణ సంబంధిత ప్రభావాలను వృద్ధుల జీవితాలపై తీవ్రతరం చేసింది. వృద్ధ మహిళలు వారి రాజకీయ, పౌర, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక జీవితాలకు అర్థవంతంగా కొనసాగుతున్నప్పుడు వారి రచనలు అనుభవాలు ఎక్కువగా విస్మరించబడతాయి, వయస్సు లింగ సమ్మేళనాలపై వివక్షత మధ్య విభజన ఉన్న అసమానతలు, పురోగతి కలిపి ప్రతికూల సాధారణీకరణలు. వృద్ధుల అంతర్జాతీయ రోజు (యూనిడోప్) యొక్క 2022 నేపథ్యం ప్రపంచ సవాళ్లను నడిపిస్తూ వారి పరిష్కారాలకు పునరావృత ధైర్యంతో సహకరిస్తుంది. వృద్ధ మహిళల కీలక రచనలను గుర్తించి, వారి గాత్రాలు చేర్చడం, దృక్కోణాలు అవసరాలు స్థానిక, జాతీయ ప్రపంచ సవాళ్లు మరియు విపత్తులను మెరుగుపర్చడానికి అర్థవంతమైన విధానాలను రూపొందించడానికి కీలకమైనవి. 2022 పర్యావరణ, సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రపంచ వ్యాప్తంగా డేటా సేకరణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి, వయస్సు లింగం ద్వారా అసమ్మతిని ఈ వృద్ధాప్యంపై వియన్నా ఇంటర్నేషనల్ ప్లాన్ యాక్షన్ వంటి కార్యక్రమాలు ముందుగానే, ఇది 1982 ప్రపంచ శాసనసభగా వృద్ధాప్యం చేత, ఆ సంవత్సరం అన్ జనరల్ అసెంబ్లీ చేత ఆమోదించింది. 1991 లో, జనరల్ అసెంబ్లీ వృద్ధులకు ఐక్యరాజ్యసమితి సూత్రాలను (రిజల్యూషన్ 46/91) స్వీకరించింది. 2002లో, రెండో ప్రపంచ అసెంబ్లీ వృద్ధాప్యంలో మాడ్రిడ్ అంతర్జాతీయ ప్రణాళికను అమలు చేశాడు, 21 వ శతాబ్దంలో అవకాశాలు సవాళ్లను ప్రతిస్పందించడానికి అన్ని వయసుల సమాజానికి అభివృద్ధిని ప్రోత్సహించడానికి 1950–2010 మధ్యకాలంలో, ప్రపంచవ్యాప్తంగా 46 నుండి 68 సంవత్సరాల వరకు మానవుని జీవన ప్రమాణం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా, 2019 లో 65 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 703 మిలియన్ల మంది ఉన్నారు. తూర్పు ఆసియా ప్రాంతం వృద్ధుల సంఖ్య (261 మిలియన్లు), తరువాత ఐరోపా మరియు ఉత్తర అమెరికా (200 మిలియన్లకు పైగా). తరువాతి మూడు దశాబ్దాలుగా, ప్రపంచవ్యాప్తంగా 1.5 బిలియన్ల కంటే ఎక్కువ మందికి చేరుకుంటూ, 2019, 2050 ల మధ్య వృద్ధుల జీవన ప్రమాణంలో అన్ని ప్రాంతాలలో పెరుగుతున్నాయి. అతిపెద్ద పెరుగుదల (312 మిలియన్లు), రెండవ వేగవంతమైన పెరుగుదల ఉప–సహారా ఆఫ్రికాకు అంచనా వేయబడింది, ఇక్కడ 65 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభా 2019 లో 32 మిలియన్ల నుండి 2050 (218 శాతం) వరకు పెరుగుతుందని అంచనాలు పేర్కొంటున్నాయి. దీనికి విరుద్ధంగా, ఆస్ట్రేలియా న్యూజిలాండ్ (84 శాతం) ఐరోపా, ఉత్తర అమెరికాలో (48%), జనాభా ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో కంటే ఈ ప్రాంతాల్లో చాలా తక్కువగా ఉంటుందని అంచనాలు పేర్కొంటున్నాయి. అభివృద్ధి చెందిన సమూహాలలో, కనీసం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ప్రపంచంలోని గత జనాభాలో (1.1 బిలియన్లు)లో 2050 లో (1.1 బిలియన్) కంటే ఎక్కువ మందిని కలిగి ఉంటారని అంచనా. ఇంకా వేగవంతమైన పెరుగుదల కనీసం అభివృద్ధి చెందిన దేశాలలో జరుగుతుందని అంచనాలలో పేర్కొంటున్నారు. ఇక్కడ 65 ఏళ్ల వయస్సు గల వ్యక్తుల సంఖ్య 2020 నాటికి, 60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి సంఖ్య 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కంటే ఎక్కువగా ఉంటుందనీ, రాబోయే మూడు దశాబ్దాలలో, ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది, 2050లో 1.5 బిలియన్ల కంటే ఎక్కువ మంది వ్యక్తులకు చేరుకుంటుందని వారిలో 80% మంది తక్కువ మధ్య–ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు. 57 దేశాలలో 83,034 మంది వ్యక్తులపై జరిపిన సర్వే ఆధారంగా ప్రాబల్య గణాంకాలు ప్రతి ఇద్దరిలో ఒకరు మధ్యస్తంగా లేదా అధిక వయస్సు గల వైఖరిని కలిగి ఉన్నారని కనుగొన్నారు (అనగా మూస పద్ధతులు పక్షపాతం). వృద్ధాప్యంలో ఆరోగ్యం ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధులకు, వారి కుటుంబాలకు మాత్రమే కాకుండా మొత్తం సమాజాలకు కూడా అవకాశాలు లభిస్తాయి. అదనపు సంవత్సరాలు తదుపరి విద్య, కొత్త వృత్తి లేదా దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయబడిన అభిరుచిని కొనసాగించడం వంటి కొత్త కార్యకలాపాలను కొనసాగించే అవకాశాన్ని అందిస్తాయి. వృద్ధులు కూడా వారి కుటుంబాలు సంఘాలకు అనేక విధాలుగా సహకరిస్తారు. ఇంకా ఈ అవకాశాలు సహకారాల పరిధి ఒక అంశం మీద ఎక్కువగా ఆధారపడి ఉంటుంది: ఆరోగ్యం, ఆరోగ్యకరమైన వృద్ధాప్య దశాబ్దం (2021–2030) అనేది ప్రభుత్వాలు, పౌర సమాజం, అంతర్జాతీయ ఏజెన్సీలు, నిపుణులు, విద్యాసంస్థలు, మీడియా మరియు ప్రైవేట్ రంగాన్ని పది సంవత్సరాల పాటు సంఘటిత, ఉత్ప్రేరక మరియు సహకార చర్యలతో కలిసి వారి జీవితాలను మెరుగుపరచడానికి ఒక అవకాశం. వృద్ధులు, వారి కుటుంబాలు, వృద్ధాప్యం జనాభా వృద్ధాప్యం ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన సామాజిక పరివర్తనలలో ఒకటిగా మారడానికి సిద్ధంగా ఉంది, కార్మిక, ఆర్థికమార్కెట్లు, గృహాలు, రవాణా, సామాజిక రక్షణ వంటి వస్తువుల సేవల డిమాండ్‌తో సహా సమాజంలోని దాదాపు అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది. అలాగే కుటుంబ నిర్మాణాలు, తరాల మధ్య సంబంధాలు, వృద్ధాప్యంలో ఆందోళన కలిగించే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి, ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి రాజకీయ సంకల్పం, వనరులను సమీకరించడానికి మానవత్వం సాధించిన విజయాలను జరుపుకోవడానికి బలోపేతం చేయడానికి సందర్భాలు. అంతర్జాతీయ రోజుల ఉనికి ఐక్యరాజ్యసమితి స్థాపనకు అంచనా ముందే ఏర్పాటు చేసిన ఖచీ వాటిని శక్తివంతమైన న్యాయవాద సాధనంగా స్వీకరించింది.

వయోధికుల ఆరోగ్య సూచనలు

ప్రతిరోజూ ఫిట్‌గా ఉండేలా శారీరక శ్రమ (యోగ, తదితర ఎక్సర్‌సైజులు), ఆరోగ్యకరమైన బరువును మెయింటెయిన్ చేస్తూ అనారోగ్యాన్ని నివారించడానికి లేదా నియంత్రించడానికి, 6 గంటల లేదా 8 గంటలు నిద్రకు కేటాయించడం, క్రమశిక్షణతో నియమబద్ధంగా నడక, వ్యాయామం, ధ్యానం (మెడిటేషన్) రోజులో ఒక గంట సమయం వినియోగించుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. శారీరక శ్రమతో కలిపి, సరైన మొత్తంలో పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం వలన వృద్ధులు ఆరోగ్యంగా ఉండగలుగుతారు. గుండె జబ్బులు, ఊబకాయం, అధిక రక్తపోటు, టైప్–2 డయాబెటిస్ మరియు బోలు ఎముకల వ్యాధి వంటి అనేక అనారోగ్యకరమైన ఆహార మార్పులకు విధిగా తీసుకునే ఆహారంలో సరిచూసుకోవడమే కాకుండా సప్లిమెంటేషన్‌గా కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం ద్వారా మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని నివారించడంలో సహాయపడుతుంది. అధిక బరువు ఉండటం ద్వారా గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు వల్ల వయోధికుల ఆరోగ్యం ప్రమాదాన్ని పెంచుతుంది. కైజర్ శాశ్వత (బాడీ మాస్ ఇండెక్స్) కాలిక్యులేటర్ ఉపయోగించి వారి ఎత్తును ప్రామాణికంగా అనుసరించి, ఎంత బరువు ఉన్నారో తెలుసుకుంటూ, ఆనారోగ్యకరమైన బరువును తగ్గించుకోండి. వారు నివశించే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, నీటితో కలిపిన మజ్జిగ, రాగి, జొన్నలు, సజ్జా, బార్లీ గింజల జావలు ఇంకా ఇతర చలువచేసే జావలు తీసుకోవడం ద్వారా అధిక బరువుని తగ్గించుకోవచ్చు. 'నీరు కేలరీలు లేనిది'! వయసు పెరిగే కొద్దీ వృద్ధులు పడిపోయే ప్రమాదం ఉంది. బహుజాగ్రత్త చూపించవలసిన అవసరం ఉంది. అందుకు నడిచే మార్గం హాలులో విద్యుత్ తీగలు, ఇంక ఇతరితర చెత్త చెదారం లేకుండా కార్పెట్ లేదా రగ్గులు వేయడం ద్వారా పడిపోకుండా నిరోధించవచ్చు. స్నానపు గదులలో రాత్రి సమయంలో లైట్ల వినియోగాన్ని స్పష్టంగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. చెప్పులు ధరించడం అవసరం.

వయోధికుల ఆరోగ్యం కాపాడుకోవడానికి 10 చిట్కాలు

1.దూమపానం – మత్తుపదార్థాలు వదిలేయండి

వయోధికుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వృద్ధాప్యాన్ని ఎదుర్కోవడానికి ధూమపానం మరియు మత్తుపదార్థాలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుంది.

2.సమపాలల్లో పౌష్టికహారం అవసరం

వయోధికులు వయసు పెరిగే కొద్దీ జీర్ణవ్యవస్థ మందగిస్తుంది, కాబట్టి ఫైబర్ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వరి, గోధుమ, జొన్నలు, రాగులు, కొర్రలు, తైదులు మొదలైనవి వారి శరీర తత్వాన్ననుసరించి ఇంకా ఇతర బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవడం అత్యవసరం.

3.పుష్కలంగా నీరు

వయోధికులు డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉన్నందున, వారు శక్తివంతంగా ఉండటానికి పుష్కలంగా నీరు త్రాగాలి.

4.నివారణ టీకాలపై దృష్టి

కొలెస్ట్రాల్ స్థాయిలు, పెద్దప్రేగు కాన్సర్, గుండె సమస్యలు మరియు మరిన్నింటికి సంబంధించిన ఆరోగ్య పరీక్షలు సహా మెడికేర్ కవరేజీకి అర్హత పొందడం వంటి నివారణ సంరక్షణ సందర్శనలు. ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియాను నివారించడంలో సహాయపడే టీకాలు డాక్టరు సలహాపై వయోధికులు తీసుకోవాల్సి ఉంటుంది.

5.మందుల నిర్వహణపై డాక్టర్ని సంప్రదించండి

వయోధికులు ఔషధాల గురించి వారి వైద్యునితో అవసరమైనంత మేరకు తరచుగా సంప్రదించండి. ఔషధాలను మార్చడం లేదా ప్రారంభించిన తర్వాత ఎప్పటికప్పుడు ఔషధ పరస్పర చర్యలను పరిగణించి, ఏదైనా కొత్త లక్షణాలను గమనించండి (అలెర్జీ ప్రతిచర్యలు, మగత, ఆకలి లేకపోవడం వంటి గుణాలు).

6.శరీరావసరానికి తగినంత నిద్ర

తరచుగా నిద్ర లేవడం, రాత్రి నిద్రలేమి అనేది వయోధికులలో సర్వసాధారణం. నిద్రలేమిని తగ్గించడానికి లైట్లను ఆపివేయండి. వయోధికుల బెడ్‌రూమ్ సౌకర్యవంతంగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోండి. మధ్యాహ్నం వేళ అరగంట సేపు విశ్రాంతి తీసుకొవడం అవసరం.

7.ప్రశాంత చిత్తంతో మానసిక ఆరోగ్యాన్ని పొందండి

వయోధికులు రాత్రింపగళ్ళు టి.వి. ఛానల్స్‌లో నిరంతరంగా వార్తలు చూడడం, వివిధ నెట్ ప్రొవైడర్లు అందిస్తున్న హింసాత్మక డిజిటల్ సౌండ్‌తో ఉన్న సినిమాలు, సీరియల్స్ చూడటం అధికం కావడంతో తద్వారా కుటుంబ సభ్యులతో మసులుకోలేక చీటికి మాటికి అనవసరంగా తిట్టడం, అరవడం వంటి చేష్టలతో మానసికంగా అనారోగ్యం పాలవుతుంటారు. దీనితో రోజల్లా కూర్చోవడంతో వ్యాయామం లేక షుగరు, బిపి, గుండె జబ్బులకు గురవుతుంటారు. మానసిక ఆరోగ్య పరిపక్వతకు చదవడం, వ్రాయడం, సంగీతం వినడం, భక్తి ఆధ్యాత్మిక ప్రవచనాలు వినడం శ్రేయస్కరం. దానితో వారి మనస్సులను ఉత్తేజపరిచేందుకు దోహదపడుతుంది. కుటుంబంతో ఆహ్లాదంగా ఉండేందుకు చుట్టూ ఉన్న ప్రపంచంతో నిమగ్నమవ్వడానికి వీలు కుదరడంతో మానసిక ఆరోగ్యం చేకూరుతుంది.

8.దృష్టి కోసం కళ్లజోడు – దంత సమస్యలకు దంతవైద్యుడి సహకారం

కళ్లజోడు ధరించే వయోధికులు ప్రతి సంవత్సరం వారి కళ్లను పరీక్షలు చేయించుకోవాలి. దృష్టి లోపం మేరకు సరైన అద్దాలు కలిగి ఉండటం వల్ల వయోధికులు పడిపోయే అవకాశాన్ని తగ్గించవచ్చు. వయస్సుతో పాటు దంత సమస్యలు ఎదుర్కొవడం పరిపాటి. కావిటీస్ సమస్య వల్ల ప్రమాదం పెరుగుతుంది, తద్వారా నోటి ఇన్ఫెక్షన్లు మధుమేహం, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆనారోగ్య పరిస్థితులు సంభవిస్తాయి. కాబట్టి వయోధికులు దంతవైద్యుడిని క్రమం తప్పకుండా ఆరునెలలకొకసారి చూపించుకోవడం అవసరం.

9.కుటుంబంతో కలసిమెలిసి

కుటుంబంలోని అందరితో సామరస్యంగా మెలుగుతూ, మనుమలతో గడిపే సమయం వయోధికులకు ఆనందింప చేస్తుంది, తద్వారా వయోధికులను మరింత ఉత్సాహంగా మనుమలతో వారి ఆటపాటలతో పాల్గొనడం ద్వారా వారి వయస్సుకు దగ్గర చేస్తాయి, ఇది ఏ వయసులోని వారైనా వారికది అత్యుత్తమ ఔషధం.

10.సోమరితనం వదిలితే శారీరకంగా చురుకుగా ఉత్సాహంగా

వయోధికులం మేం, మాకు చాతకాదు, నేను చేయలేను అనే కుంటిసాకులు విడిచిపెట్టండి. మేము అన్ని చేయగలమన్న థీమాతో, ఆత్మవిశ్వాసంతో ప్రతిరోజు వేకువనే లేవడం, స్వచ్ఛమైన గాలిలో ప్రశాంత చిత్తంతో వాకింగ్ (కాలినడక) చేయడం అత్యవసరం. ఇక తదుపరి వ్యాయామంతోపాటు, ప్రాణాయాయం, ధ్యానం వంటివి తప్పనిసరిగా చేసుకోవడం, వృద్ధులైన ప్రతి ఒక్కరికి అవసరం అని చెప్పకతప్పదు. ఈ విధంగా ప్రతి నిత్యం దృఢసంకల్పంతో దీక్షాదక్షతతో కంకణబద్ధులై శారీరక శ్రమ చేయడం వల్ల ఎలాంటి ఒత్తిడి (డిప్రెషన్) నుండైనా ఉపశమనం పొందగల్గుతారు. అంతేకాకుండా సామర్థ్యశక్తి, జ్ఞాపకశక్తి పెరగడం తద్వారా కౌమార యవ్వనప్రాయంలో ఉన్నటువంటి పట్టుదల, ప్రావీణ్యం, నైపుణ్యం వీరికున్న అనుభవం అన్నివిధాలుగా వయోధికులకు తోడవ్వడంతో ఏ పని చేపట్టినా ఓర్పుతో, నేర్పుతో మరింత సామర్థ్యం చూపించగలుగుతారు.

వయోధికుల వేళలోనూ... టీకాలు

పుట్టినప్పటి పాపాయికి అనేక వ్యాధులు నుంచి రక్షణ కోసం నిర్ణీత వ్యవధిలో అనేక వ్యాక్సిన్లు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా జీవితంలోని బాధ్యతలు ముగిసి... మలిసంజ వేళలోనూ... వార్ధక్యంలోకి ప్రవేశించినప్పుడు కూడా, మరో బాల్యం అంటారు. ఎందుకంటే... పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి ఎలా తగ్గుతుందో... పెద్దవాళ్ల వయసు మరింత పైబడుతున్న కొద్దీ వారిలోనూ రోగనిరోధక శక్తి తగ్గుతుంటుంది. అందుకే పుట్టినప్పటి పాపాయి లాగే వృద్ధాప్యంలో అడుగిడుతున్న వారికి టీకాల అవసరం ఉంటుంది. కానీ... ఉన్న ఆరోగ్యం ఎలాగూ బాగుంది... దీని కోసం మళ్లీ ఈ వయసులో టీకాలెందుకు అన్నది చాలామంది వృద్ధుల ఆలోచనాసరళి. వృద్ధాప్యంలో సమయానికి తీసుకోవాల్సిన టీకాలు వేయించుకోవడం లాభదాయకం. ఆ విషయంపై అవగాహన కల్పించడం అత్యవసరం. భారతదేశంలో, దేశవాసుల సగటు ఆయుఃప్రమాణం (లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ రేట్) 68.89 ఏళ్లు. అంటే దాదాపు 70 ఏళ్లు అనుకోవచ్చు. గత పదేళ్ల వ్యవధిలో ప్రజల ఆయుఃప్రమాణం ఐదు సంవత్సరాలు పెరిగింది. ఇలా ప్రజల ఆయుఃప్రమాణం పెరగడం అన్నది ఒక మంచి సూచికగా భావించినా... వృద్ధాప్యంలో వచ్చే న్యుమోనియా జబ్బుతో ఏటా మన దేశంలో రెండున్నర లక్షల మరణాలు సంభవిస్తున్నాయి. న్యుమోనియా వ్యాధికి బ్యాక్టీరియా, వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లలో ఏవైనా కారణం కావచ్చు. సాధారణంగా కౌమారం, యవ్వనం, యువకుల్లో, మధ్యవయస్కుల్లో అంత ప్రమాదకరం కాని న్యుమోనియా వృద్ధుల్లో చాలా ప్రమాదకరంగా పరిణమించడమే కాదు... ఒక్కోసారి ప్రాణాలనూ హరించవచ్చు. ఉదా: గత రెండేళ్ళుగా విజృంభించిన కరోనా మహమ్మారి (కోవిడ్–19) తో మరణించిన వారి సంఖ్యలో ఎక్కువ శాతం వృద్ధులు కావడం గమనార్హం.

వయోధికుల జీవన గమ్యం

వృద్ధులు గడచిన జీవితంలో ఉద్యోగం, వ్యాపారం వంటి అనేకానేక రంగాలలో బిజి బిజీగా గడిపిన వ్యవహారశైలి. తల్లిదండ్రుల బాధ్యత, వారి ఆరోగ్యసమస్యలు, పిల్లల ఆలనా పాలనా, విద్యాభ్యాసం, ఉద్యోగం, పెళ్ళిల్లు ఇలా ఒకదాని వెంట ఒకటి బండెడు బరువును మోస్తూ... కాలం గిర్రున తిరిగి వార్ధక్యంలోకి అడుగుపెట్టడం, అది కోటీశ్వరుడైనా... సామాన్యుడైనా... నిరుపేదలైనా... ప్రతి ఒక్కరికీ సహజం. కోకిల పాటల ఆమని ఎంత సహజమో, పండుటాకుల శిశిరమూ అంతే సహజం. మల్లెపూవుల పొదలపై మధుప పంక్తులు వ్రాలుటెంత సహజమో, జీర్ణపత్రముల శ్లథశైశిరములూ అంతే సహజం. దేహమంటే పెరిగేది. శరీరమంటే క్షీణించేది. కౌమార యవ్వనాలే ఎన్నటికీ వుండిపోవు.

దేహినో అస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా... అని గీతలో ఒక శ్లోకం వుంది.

ఈ దేహంలో కౌమారం, యవ్వనం, వార్ధక్యం ఎట్లాగైతే వున్నాయో... అని దేహంతరప్రాప్తి క్రమాన్ని వివరిస్తుంది... ఆ శ్లోకం.

చివురాకు ఎన్ని మిసమిసలున్నా, పండుటాకుగా మారక తప్పదు. వార్ధక్యమూ అంతే. ఈ వార్ధక్య దశలో జీవనశైలిని మార్చుకొని, మంచి అలవాట్లతో ఆయుఃప్రమాణాన్ని పెంచుకొని వయోధికులు ('వంద' సంవత్సరాలు) ఆరోగ్యంగా సునాయానంగా జీవించవచ్చు. 'అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం' సందర్భంగా సోదర/సోదరీ మణులందరికీ 'వంద'నాలు.

సర్వేజనాః సుఖినోభవంతు!

శారద శృంగేరి
9490 26 1119

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

-టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్రెడ్డి

-దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ,నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిల్లాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి దుర్గామాతను వేడుకున్నారు . దేవి శ రన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో కేజీ యూత్ తిమ్మాపూర్ గ్రామం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాతా అమ్మవారి మండపం వద్ద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం కేజీ యూత్ సభ్యులు మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు . ఆయన వెంట కమిటీ మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ,ఈర్ల పెల్లి రాజు, వెంకటేష్, నీలి మదుపాల్,సతీష్,

నరేందర్, నల్లపు దివాకర్, జనార్దన్, వెంకటేష్, హరీష్ తదితరులు ఉన్నారు

దళితుల ఆర్థికాభివృద్ధికే దళిత బందు పథకం

–ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత

బందు పథకం దళిత ఆర్థిక అభివృద్ధి కేనేని వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేశ్ బాబు అన్నారు .వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీములల్లో భాగంగావేములవాడ పట్టణంలో మార్క్ ఇంజినీరింగ్ , వెల్డింగ్ వర్క్స్ యూనిట్ ను శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ప్రారంభించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళిత బంధు ప్రత్యేకం అని, దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వాలంభనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు.. నిన్ననే సీ.ఎం. కేసీఆర్ 50 కోట్లతో 500 యూనిట్లను శాసనసభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. మరో 500 యూనిట్లను మంజూరు చేసిన సీ.ఎం.కేసీఆర్ కి మనందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎం.పి.పి భైరగొని లావణ్య , బండపల్లి సర్పంచ్ న్యాత విజయ, ఫ్యాక్స్ చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎం.పీ. టీ.సీ.లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధులుదుర్వినియోగంఅభివృద్ధి శూన్యం : కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి): వేముల వాడ పట్టణంలో మూలవాగు బతుకమ్మ తప్పే కాడ కాంగ్రెస్ పార్టీ వేములవాడ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి కాంగ్రెస్ నాయకులు మూల వాగు లోని బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ 22 లక్షల తోని టిఆర్ఎస్ ప్రభుత్వం మూల వాగులో అభివృద్ధి అని టౌన్ లో లైట్ల అభివృద్ధి అని అన్నారు .

ఆ అభివృద్ధిలో చూస్తే సగానికి సగం నిధుల దోపిడీ కాని అభివృద్ధి మాత్రం కనబడటం లేదు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనిఅన్నారు . నిన్న అధికార పార్టీ నాయకులు 25 కోట్లు ముప్పు గ్రామాల బాధితులకు ఇస్తున్నామని అన్నారు అది ముమ్మాటికి ముప్పు గ్రామాల ఐక్యవేదిక నాయకులు ముప్పు గ్రామాల ప్రజల విజయంగా భావిస్తామని 8 సంవత్సరాల నుండి లేనిది మొన్న రోడ్డు మీదకు వచ్చి ముప్పు గ్రామాల ప్రజలు సోదరి

మణులు రోడ్డెక్కి అడుక్కునే విధంగా అధికార పార్టీ చేస్తుందని వారి ఓట్లతో గెలిచి వారిని రోడ్డు మీదకి వచ్చే విధంగా చూసే విధానం టిఆర్ఎస్ పార్టీకి ఉన్నదని రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పాత సత్యలక్ష్మి అరుణ్ తేజ చారి నాగుల రాము గౌడ్, కనికరపు రాకేష్ దాడి మల్లేశం కూర దేవయ్య గడ్డం రేణుక చంద్రగిరి శ్రీనివాస్ వస్తాద్ రాజు శంకర్ ఖమ్మం గణేష్ మధు తదితరులు ఉన్నారు

దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు జరిగే స్వచ్ఛ భారత్ 2022 ప్రచారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ 1 అక్టోబర్ 2022 నుండి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా జరిగే స్వచ్ఛ భారత్ 2022ను ప్రారంభించను న్నారు.నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఔజఖూ) అనుబంధ యూత్ క్లబ్‌లు ద నేషనల్ సర్వీస్ స్కీమ్ అనుబంధ సంస్థల నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా 744 జిల్లాల్లోని 6 లక్షల గ్రామాల్లో స్వచ్ఛ భారత్ 2022 కార్యక్రమం నిర్వహించబడుతోంది. యువజన వ్యవహారాల శాఖ స్వచ్ఛ భారత్ 2022 ద్వారా కోటి కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పారవేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

స్వచ్ఛ భారత్ 2022 గురించి వీడియో సందేశంలో శ్రీ అనురాగ్ ఠాకూర్ ముందుగా తెలియజేస్తూ, పరిశుభ్రత పై అవగాహన పెంచడం, ప్రజలను చైతన్యం చేయడం మరియు భారతదేశాన్ని పరిశుభ్రంగా మార్చడంలో వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో స్వచ్ఛ భారత్ 2022 ప్రారంభించబడు తుందని చెప్పారు. ఈ చొరవలో, వివిధ ప్రాంతాలు, భాషలు మరియు నేపథ్యాల ప్రజలు కలిసి పని చేస్తారు మరియు వ్యర్థాలను పూర్తిగా స్వచ